بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
Weekly BADAR Qadian Telugu

సంపుటి 4
సంచిక 28
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**11 జులై 2019, 07 జుల్ ఖాయిదా 1440, హి.ఖ, 11 వఫా 1398, హి.శ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు

وَاعۡتَصِمُوۡا بِحَبۡلِ اللّٰہِ جَمِیۡعًا وَّلَا تَفَرَّقُوۡا ۪ وَاذۡکُرُوۡا نِعۡمَتَ اللّٰہِ عَلَیۡکُمۡ اِذۡ کُنۡتُمۡ اَعۡدَآءً فَاَلَّفَ بَیۡنَ قُلُوۡبِکُمۡ فَاَصۡبَحۡتُمۡ بِنِعۡمَتِہٖۤ اِخۡوَانًا ۚ ○ (آل عمران:104)

మీరందరు కలసి కట్టుగా అల్లాహ్ సూత్రమును పట్టుకొనుడు. మీలో మీకు విభేదములుండరాదు. అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును జ్ఞాపకముందుంచు కొనుడు. మీరు పరస్పరము శత్రువులుగా నున్నప్పుడు అతడు మీ హృదయములను ప్రేమతో ఏకవొనర్చెను. అతని అనుగ్రహముతో మీరు సోదరులైరి.
(ఆలే ఇమ్రాన్: 104)

అంధత్వము రెండు రకాలు. ఒకటి కన్నుల అంధత్వము, రెండవది హృదయ అంధత్వము. కన్నుల అంధత్వము మానవుని విశ్వాసంపై ఎలాంటి చెడు ప్రభావంను చూపదు కాని, హృదయ అంధత్వ ప్రభావం మాత్రం మానవుని విశ్వాసంపై తప్పక పడుతుంది. అందుకే ముఖ్యమైన అతి ముఖ్యమైన విషయమేమనగా, ప్రతి వ్యక్తి అల్లాహ్ తాలాతో తనకు స్వచ్ఛమైన జ్ఞానజ్యోతిని, పరిపూర్ణ దివ్య దృష్టిని, చూపును ప్రసాధించమని, షైతాన్ దుష్టత్వముల నుండి తమను కాపాడమని పూర్తి విధేయతతో, వినమ్రతతో దుఆలు చేయాలి.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

దైవత్వ తిరస్కరణ ఆధార, నిదర్శన రహితముగా కాకుండా భూమ్యాకాశములలో నిండియున్న అతని అద్భుతాలు, మహిమలు, అతని ప్రాణులను, కళాత్మకతను చూసిన తరువాత కూడ దైవత్వాన్ని తిరస్కరించడం అంధత్వమనబడును.

అంధత్వము రెండు రకాలు. ఒకటి కన్నుల అంధత్వము, రెండవది హృదయ అంధత్వము. కన్నుల అంధత్వము మానవుని విశ్వాసంపై ఎలాంటి చెడు ప్రభావంను చూపదు గాని, హృదయ అంధత్వ ప్రభావం మాత్రం మానవుని విశ్వాసంపై తప్పక పడుతుంది. అందుకే ముఖ్యమైన అతి ముఖ్యమైన విషయమేమనగా, ప్రతి వ్యక్తి అల్లాహ్ తాలాతో తనకు స్వచ్ఛమైన జ్ఞానజ్యోతిని, పరిపూర్ణ దివ్య దృష్టిని, చూపును ప్రసాధించమని, షైతాన్ దుష్టత్వముల నుండి తమను కాపాడమని పూర్తి విధేయతతో, వినమ్రతతో దుఆలు చేయాలి.

**ప్రళయ దినముపై విశ్వాసం:-**

షైతాన్ దుష్టత్వములు అనేకముగా గలవు. వాటి అన్నింటిలో భయంకరమైన దుష్టత్వము మరియు అపోహ మానవుని హృదయంలో ఏర్పడి అది మానవున్ని ఖసిరద్దునియాఁ వల్ ఆఖిరతి+గా చేయును. ఇది ప్రళయ దినమునకు చెందినది. ఎందుకనగా సత్కార్యములన్నింటికి, సన్మార్గములన్నింటికి గొప్ప మార్గము ఇతర ఆచర వ్యవహారలతో పాటు ప్రళయ దినముపై విశ్వాసమును కల్గియుండడం. మానవుడు ప్రళయ దినమును మరియు అక్కడి కర్మలను కేవలం కథలుగా, గాథలుగా భావించినచో అతడు తిరస్కరించబడును. ఇహపరలోకాలను నాశనం చేసుకున్న వాడగును. అందుకే ఆ ప్రళయ దినపు భయం చివరికి మానవున్ని ఆందోళనకు గురి చేసి, అతనిలో విధేయత, వినమ్రతలను కల్గింపజేసి అతనిని జ్ఞానజ్యోతి యొక్క స్వచ్ఛమైన చెలిమ వైపు తీసుకొనివచ్చును. పైగా నిజమైన భయాందోళన, దైవభీతి లేకుండా స్వచ్ఛమైన జ్ఞానజ్యోతి లభించదు. కావున ప్రళయ దినమును గూర్చి అనుమానములను కల్గి ఉ ండడం అనగా తమ విశ్వాసంను ఆపదలో పడవేసుకోవడమేనని అర్థం. సఫలీకృత మరణంలో ఆటంకములు కొని తెచ్చుకోవడమే అగును.

**సత్యవంతుడి జీవన శైలి:-**

ప్రపంచము నుండి గడిచిపోయిన సత్యవంతులు, సన్మార్గులు, నిజాయితి పరులు రాత్రి వేళలో మోల్కొని ఉదయం వరకు నమాజ్‌లలో నిలబడుచూ, సాష్టాంగములు చేయుచూ ఉండేవారు. వారు అధికమైన శారీరక దృఢత్వంను కల్గియున్నారని, బలిష్టముగా ఉన్నారని, కండలు తిరిగిన ఉస్తాదుల్లాగా ఉన్నారని మీరు భావిస్తున్నారా?. అది నిజం కాదు. ఆధ్యాత్మిక శక్తి, సామర్థ్యములతో చేయునట్టి కార్యక్రమాలను శారీరక శక్తి సామర్థ్యాలతో చేయడం సాధ్యం కాదనే విషయాన్ని తప్పక గుర్తుంచుకోగలరు. మానవులలో అనేకులు రోజుకు మూడు నుండి నాలుగు సార్లు భోజనం చేయడంను, పైగా రుచి కరమైన భోజనములను అనగా భిర్యానీలను, పుష్టిని కల్గించు భోజనాలను ఆరగించడాన్ని మనం చూస్తునే ఉంటాము. కాని ఫలితము ఏమౌతుందో చూడండి. ఉదయం వరకు వారు గురకలు పెట్టుతు నిద్రిస్తూనే ఉంటారు. వారిపై నిద్రయే ఆధిపత్యంను వహించును. వారుపై నిద్ర మరియు నిర్లక్ష్యం ఎంతగా ఆధిపత్యమును చూపుననగా వారు తహజ్జుద్ సల్బు వారైనను వారికి ఇషా నమాజ్ చదవడం కూడ అతి భారమైన పనిగా అనిపించును.

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప గొప్ప అనుచరులను చూడండి!. వారు రిజ్వానుల్లాహి అలైహి అజ్మయీన్‌లు అవిశ్వాసుల వలే ఏమైన రుచికరమైన, ప్రీతికి అనుగుణమైన భోజనాలకు అధిక ప్రాధాన్యతనిచ్చేవారా?. కాదు, అలా వారు ఎన్నడు ఆశించలేదు. వారిని గూర్చి గత గ్రంథాలలో రాత్రులలో నమాజ్‌లకై మేల్కొనువారు, పగటి వేళలో ఉపవాసములు ఉండువారని ప్రస్తావన గలదు. వారి రాత్రులు దైవ స్మరణలో, ప్రార్థనలలో కొనసాగేవి. అలాంటప్పుడు వారు ఏ విధముగా జీవించే వారు? అని ప్రశ్న తలెత్తును. వారి జీవన శైలిని గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్ వ వమిన్ రిబాతిల్ ఖైలి తుర్‌హిబూన బిహి అదువల్లాహి వ అదువ్వకుం (అన్ఫాల్: 61) మరియు యా అయ్యు అల్లజీన ఆమను ఇస్‌బిరూ వ సాబిరూ వ రాబితూ. (ఆలే ఇమ్రాన్: 201) అని తెల్పినది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 44-46, ప్రచురణ 2018, ఖాదియాన్)

## 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలానా ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

నేడు ఈ రమజాన్ మాసపు చివరి శుక్రవారము. సాధారణంగా ప్రజల దృష్టి ఇటు వైపు వున్నందున అధిక సంఖ్యలో ప్రజలు జుమా నమాజ్ కొరకు వస్తుంటారు. దైవికముగా ప్రస్తుతం పాఠశాలలకు సెలవులు కొనసాగుచున్నాయి. మరి కొన్ని కార్యాలయాలకు సెలవులు కొనసాగుచున్నాయి. కావున ప్రజలు ప్రత్యేక శ్రద్ధతో అధిక సంఖ్యలో హాజరగుటకు ప్రయత్నిస్తుంటారు. ఆ దృశ్యాలు కూడ మనకు కనబడుతూనే ఉంది.

నిజమైన భావన కలిగి వున్న వ్యక్తి నిశ్చయముగా ఈ వ్యాపారములకు, వాణిజ్యములకు ద్వితీయ ప్రాధాన్యతనిచ్చునని అల్లాహ్ తాలా తెలిపెను. జుమా నమాజ్ తర్వాత మీకు స్వేచ్ఛ గలదని కూడ అల్లాహ్ తఆలా వెంటనే సూచించెను. అప్పుడు నిస్సందేహంగా మీ ప్రాపంచిక పనులు, వ్యాపారములలో నిమగ్నము కావచ్చును. అల్లాహ్ తఆలా మీ ప్రాపంచిక పనులలో కూడ శుభము కలిగించును. కాని తమ ప్రార్థనలను కేవలం జుమాకే పరిమితం చేయకూడదని, అల్లాహ్ తఆలాను మీరు అనుక్షణం గుర్తు చేసుకోవలెనని. అల్లాహ్ తఆలా స్తోత్రము వైపు దృష్టి సారించినచో అల్లాహ్ తఆలా మీకు గతము కంటే ఎక్కువ ధార్మిక, ఆధ్యాత్మిక, ప్రాపంచిక విజయములు చేకూర్చునని ఎంతో స్పష్టముగా మరల తెలియజేసెను.

'జుమా అనునది పండుగ రోజు. ఈ పండుగ ఇతర పండుగల కంటే ఉత్తమమైనది. ఎందుకు ఉత్తమమైనది?. ఎందుకనగా ఈ పండుగ కొరకు జుమా అధ్యాయము ప్రత్యేకంగా అవతరించినది. అనగా జుమా అధ్యాయంలో ప్రత్యేక శ్రద్ధతో జుమా నమాజ్ సలుపవలెనను ఆదేశం గలదు. అనంతరం వారు జుమా ప్రాధాన్యతను తెలుపుచు ఇట్లనిరి. హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు–ఒక యూదుని మధ్య జరిగిన సంభాషణను కూడ వారిట్లు తెలిపిరి. اَلْيَوْمَ اَكْمَلْتُ لَكُمْ دِيْنَكُمْ అనగా నేడు నేను మీ కొరకు మీ ధర్మమును సంపూర్ణం చేశాను. అను సూక్తి అవతరించినప్పుడు ఈ సూక్తి మా కొరకు అవతరించినచో మేము ఆ రోజును పండుగ దినముగా జరుపుకొనేవారమని ఒక యూదుడు అనెను. అందుకు హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు అతనికి బదులిస్తూ జుమా కూడ పండుగ దినమే. ఎందుకనగా ఈ సూక్తి జుమా రోజున అవతరించినదని తెలిపిరి.

ఈ ప్రమాణములను పొందుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ః(ఆమీన్)

సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 31 మే 2019 ( 31 హిజ్రత్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اِذَا نُوْدِيَ لِلصَّلٰوةِ مِنْ يَّوْمِ الْجُمُعَةِ فَاسْعَوْا اِلٰى ذِكْرِ اللهِ وَذَرُوا الْبَيْعَ ؕ ذٰلِكُمْ خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۝ فَاِذَا قُضِيَتِ الصَّلٰوةُ فَانْتَشِرُوْا فِي الْاَرْضِ وَابْتَغُوْا مِنْ فَضْلِ اللهِ وَاذْكُرُوا اللهَ كَثِيْرًا لَّعَلَّكُمْ تُفْلِحُوْنَ ۝ وَاِذَا رَاَوْا تِجَارَةً اَوْ لَهْوًا انْفَضُّوْۤا اِلَيْهَا وَتَرَكُوْكَ قَآئِمًا ؕ قُلْ مَا عِنْدَ اللهِ خَيْرٌ مِّنَ اللَّهْوِ وَمِنَ التِّجَارَةِ ؕ وَاللهُ خَيْرُ الرّٰزِقِيْنَ ۝

ఈ సూక్తుల అనువాదమిట్లు గలదు. ఓ విశ్వాసులారా! శుక్రవారపు ఒక భాగములో ప్రార్థన నమాజ్ కొరకు పిలువబడినప్పుడు అల్లాహ్ స్తోత్రము వైపు వ్యాపారమును విడిచి శీఘ్రగతిలో పొమ్ము. మీకు తెలిసివున్నచో మీకొరకిది ఉత్తమమైనది. కనుక ప్రార్థనానంతరము భూమిపై వ్యాపించుము. అల్లాహ్ అనుగ్రహములో నుండి కొంత దానిని వెతుకుము. మీరు విజయులగుటకు అల్లాహ్‌ను తరచుగా స్తుతించుము. వారు ఏదేని వ్యాపారముగాని, వినోదమును చూచినప్పుడు దాని వైపు పరుగులు తీయుదురు. నిన్ను ఒంటరిగా వదిలి వేయుదురు. నీవు ఇట్లనుము. అల్లాహ్ వద్ద నున్నది వినోదము, వ్యాపారము కంటే చాలా ఉత్తమమైనది. ఆహారము నొసంగువారిలో అల్లాహ్ అందరికంటే ఉత్తముడు.

నేడు ఈ రమజాన్ మాసపు చివరి శుక్రవారము. సాధారణంగా ప్రజల దృష్టి ఇటు వైపు వున్నందున అధిక సంఖ్యలో ప్రజలు జుమా నమాజ్ కొరకు వస్తుంటారు. దైవికముగా ప్రస్తుతం పాఠశాలలకు సెలవులు కొనసాగుచున్నాయి. మరి కొన్ని కార్యాలయాలకు సెలవులు కొనసాగుచున్నాయి. కావున ప్రజలు ప్రత్యేక శ్రద్ధతో అధిక సంఖ్యలో హాజరగుటకు ప్రయత్నిస్తుంటారు. ఆ దృశ్యాలు కూడ మనకు కనబడుతూనే ఉంది.

జుమా అధ్యాయములోని చివరి రుకు సూక్తులను నేను పఠించినాను. జుమాల ప్రాముఖ్యత గురించి అల్లాహ్ తఆలా ఇందులో స్పష్టముగా తెలిపెను. కావున జుమాకు హాజరగుట అల్లాహ్ తఆలా దృష్టిలో చాలా ముఖ్యము. జుమా నమాజ్ కొరకు పిలువబడినప్పుడు ఎలాంటి అలసత్వము ప్రదర్శించకుండా ఎంతటి ముఖ్యమైన పనులున్నా జుమా నమాజ్ కొరకు హాజరు కావలెనని అల్లాహ్ తఆలా స్పష్టము చేసెను. వ్యాపారము బాగా సాగే సమయమైనను, ఒక వ్యాపారుడికి లక్షలు, కోట్ల నష్టము వాటిల్లుచున్నను పట్టించుకోకూడదు. ప్రాపంచికపరంగా లక్షల, కోట్ల నష్టము వాటిల్లే అవకాశమున్నను పట్టించుకోకుండా జుమా నమాజ్ కొరకు హాజరు కాగలరు. ఎందుకనగా జుమా నమాజ్ కొరకు వచ్చుట, కేంద్ర మస్జిద్‌లో జుమా నమాజ్ సలుపుట, ఇమామ్ ఖుత్బా వినుట మీ కొరకు మీ వ్యాపారముల, వాణిజ్యముల, ప్రాపంచిక పనుల కంటే వేలాది, లక్షలాది రెట్లు మేలైనది. కాని దీని గురించి నిజమైన, సరియైన భావన కలిగివున్న వ్యక్తి మాత్రమే దీనిని అర్థము చేసుకోగలడు.

నిజమైన భావన కలిగి వున్న వ్యక్తి నిశ్చయముగా ఈ వ్యాపారములకు, వాణిజ్యములకు ద్వితీయ ప్రాధాన్యతనిచ్చునని అల్లాహ్ తాలా తెలిపెను. జుమా నమాజ్ తర్వాత మీకు స్వేచ్ఛ గలదని కూడ అల్లాహ్ తఆలా వెంటనే సూచించెను. అప్పుడు నిస్సందేహంగా మీ ప్రాపంచిక పనులు, వ్యాపారములలో నిమగ్నము కావచ్చును. అల్లాహ్ తఆలా మీ ప్రాపంచిక పనులలో కూడ శుభము కలిగించును. కాని తమ ప్రార్థనలను కేవలం జుమాకే పరిమితం చేయకూడదని, అల్లాహ్ తఆలాను మీరు అనుక్షణం గుర్తు చేసుకోవలెనని. అల్లాహ్ తఆలా స్తోత్రము వైపు దృష్టి సారించినచో అల్లాహ్ తఆలా మీకు గతము కంటే ఎక్కువ ధార్మిక, ఆధ్యాత్మిక, ప్రాపంచిక విజయములు చేకూర్చునని ఎంతో స్పష్టముగా మరల తెలియజేసెను. అల్లాహ్ తఆలాను స్తుతించువారు అల్లాహ్ తఆలాను గుర్తు చేసుకున్నప్పుడు జుమా నమాజ్ తర్వాత మేము అసర్ నమాజ్ కూడ చదవవలెను, ఇది కూడ మా కర్తవ్యములలో ఒకటి, మగ్రిబ్ నమాజ్ కూడ చదవవలెను, అనంతరం ఇషా నమాజ్ కూడ చదవవలెను, ఈ నమాజులు తప్పనిసరిగా చదువవలసినవని గుర్తు పెట్టుకుంటారు.

ప్రాపంచిక వ్యాపారములు లేదా ఇతర వరములన్నియు అల్లాహ్ తఆలా దయతోనే లభించును. కావున విజయమనేది అల్లాహ్ తఆలా స్మరణ, అతని ప్రార్థనతో ముడిపడివున్నదని గ్రహించవలెను. ఈ జుమా నమాజ్‌ను నలుపడం, దేవున్ని స్మరించుకోవడం, అతని ఆరాధనల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించడం వంటివి కేవలం రమజాన్ మాసం వరకే ఉండకూడదు. ఈ ఆదేశము అన్ని జుమాల కొరకు అనే విషయం. ఇది సాధారణమైన ఆదేశమైన దీనికి ఒక ప్రత్యేకత గలదు అనే విషయం కూడ ఈ సూక్తుల ద్వారా తెలుస్తుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట జుమా ప్రాముఖ్యతను తెలుపుచు ఇట్లనిరి.

'జుమా అనునది పండుగ రోజు. ఈ పండుగ ఇతర పండుగల కంటే ఉత్తమమైనది. ఎందుకు ఉత్తమమైనది?. ఎందుకనగా ఈ పండుగ కొరకు జుమా అధ్యాయము ప్రత్యేకంగా అవతరించినది. అనగా జుమా అధ్యాయంలో ప్రత్యేక శ్రద్ధతో జుమా నమాజ్ సలుపవలెనను ఆదేశం గలదు. అనంతరం వారు జుమా ప్రాధాన్యతను తెలుపుచు ఇట్లనిరి. హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్‌హు-ఒక యూదుని మధ్య జరిగిన సంభాషణను కూడ వారిట్లు తెలిపిరి. اَلْيَوْمَ اَكْمَلْتُ لَكُمْ دِيْنَكُمْ అనగా నేడు నేను మీ కొరకు మీ ధర్మమును సంపూర్ణం చేశాను. అను సూక్తి అవతరించినప్పుడు ఈ సూక్తి మా కొరకు అవతరించినచో మేము ఆ రోజును పండుగ దినముగా జరుపుకొనేవారమని ఒక యూదుడు అనెను. అందుకు హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్‌హు అతనికి బదులిస్తూ జుమా కూడ పండుగ దినమే. ఎందుకనగా ఈ సూక్తి జుమా రోజున అవతరించినదని తెలిపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. కాని చాలా మందికి ఈ పండుగ గురించి తెలియనే తెలియదు.

ఈ పండుగను అల్లాహ్ తాలా ప్రతి వారమునకు ఒకసారి జరుపుకొమ్మని ఆదేశించెను, ఈ జుమా రోజున ధర్మము పూర్తి అయినట్లు వార్త అందించబడెను, తన వరములను సంపూర్ణము చేసినట్లు అల్లాహ్ తఆలా శుభవార్త నందించెను. అయినా కూడ ఈ రోజుకు అంతగా ప్రాముఖ్యత ఇవ్వబడడం లేదు. కాని రమజాన్ మాసపు చివరి జుమాలో ప్రత్యేక శ్రద్ధతో పాల్గొని మిగిలిన జుమాలన్నిటి పుణ్యము పొందగలమని భావిస్తారు. కావున చాలా తపనతో తమ జుమాలను రక్షించుకోవలెను. రమజాన్ చివరి జుమాకు ఇచ్చినంత ప్రాధాన్యత సంవత్సరములోని మిగతా జుమాలన్నిటికి ఇవ్వవలసిన అవసరమున్నది. ప్రతి విశ్వాసి ఒకవేళ అతడు స్వచ్ఛమైన విశ్వాసి అయినచో అతడు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలని అల్లాహ్ తాలా కోరుచున్నాడు. కాని ఏం జరుగుతుంది?. చాలా మంది ఇటువైపు శ్రద్ధ వహించడం లేదు. తమ ప్రాపంచిక వ్యాపారములు, ప్రాపంచిక ఆసక్తులలో మునిగి తమ జుమాను కోల్పోవుచున్నారు. అల్లాహ్ తఆలా వద్ద నున్నది ఈ ప్రాపంచిక వస్తువులు, ధనము, ఆసక్తుల కంటే చాలా గొప్పదనే వాస్తవం మరియు అల్లాహ్ తాలాయే మీకు సంపదలను అందజేయుననే విషయం కూడ మీకు తెలిసి ఉండాలి. కనుక ఇది చాలా ముఖ్యమైన, ప్రతి విశ్వాసి దృష్టి సారించాల్సిన విషయమిది. ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించే మనము ఇటువైపు ప్రత్యేక దృష్టిని సారించవలసిన అవసరము చాలా ఉన్నది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు తాలా అనుహు ఒక సందర్భమున " ఈ కాలపు ఇమాంను విశ్వసించిన అహ్మదీయులే అసలైన విశ్వాసులు" అని తెల్పిరి. (హఖాయికుల్ ఫుర్ఖాన్ సంపుటి 4, పుట 122-123)

కావున ఈ విశ్వసించడమనేది మనపై ఒక బాధ్యతను వేయుచున్నది. అదేమనగా, అల్లాహ్ తాలా బోధనలనుసారంగా మన నడవడికలు, కార్యకలాపాలు ఉండవలెను. అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొనుటకు ప్రయత్నించవలెను. ప్రాపంచిక కోరికలు మన ప్రాధాన్యం కాకుడదు. అల్లాహ్ ప్రీతిని పొందుటకు ప్రయత్నించడం, ప్రీతిని పొందడమే మన ప్రాధాన్యం కావలెను. కాని మనలో అనేకులు మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినచో ఎందుకు విశ్వసించామనే విషయాన్ని మరిచిపోవడం జరిగింది. వారు (అ) అల్లాహ్ తాలాతో మన అనుబంధమును పటిష్టం చేయుటకు అవతరించారు. ప్రాధాన్యతలన్నింటిలో ముఖ్యమైనది అల్లాహ్ తాలా ప్రీతిని పొందడం, అతని ప్రేమను పొందడం అనే విషయాన్ని తెలియజేయుటకు వారు అవతరించారు. కావున ఎప్పటి వరకైతే మన ప్రాపంచిక కోరికలు పూర్తి గావింపబడవో అప్పటి వరకు మనము అల్లాహ్ తాలా సన్నిధికి వెళ్ళని వారము అనగా నమాజ్ సల్పుటకు వెళ్ళని వారము, మన కోరికలను పూర్తి చేయమని వేడుకొనుటకు అతని ఆస్థానంలో మోకరిల్లు వారలము మాత్రమే కాకూడదు. అల్లాహ్ తాలా ప్రీతిని పొందు ప్రాధాన్యత కూడ సరిగా తెలియని వారలము, కేవలం మన కోరికలకు, ప్రాపంచిక అవసరములకే ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చు వారలము కూడ మనము కాకూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి. " నేను మీకు నిజాన్ని చెబుతున్నాను. అల్లాహ్ తాలా అదృష్టవంతుల కొరకు ఏర్పాటు చేసిన ఒక శుభ సందర్భము ఇది. ఈ సందర్భము నుండి ప్రయోజనం పొందువారే శుభప్రదనీయులు. నాతో అనుబంధమును ఏర్పర్చుకున్న మీరు పొందవలసినది పొందినామని ఏ మాత్రం గర్వమును ప్రదర్శించకుము. తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శిస్తూ, దూషించి దేవుని ఆగ్రహానికి గురైనటువంటి ఆ తిరస్కరుల కంటే అదృష్టస్థాయికి మీరే సమీపంలో ఉన్నారననుది కూడ నిజమే." అదృష్టాన్ని పొందుటకు మీరు సమీపంలో ఉన్నారు. మరల వారు (అ) ఇట్లనిరి. " అంతేగాకుండా మీరు సద్దుద్దేశంతో ముందుకు వచ్చి దేవుని ఆగ్రహం నుండి తమను తాము రక్షించుకొనుటకు ప్రయత్నించారన్నది కూడ నిజమే. నేటి కాలంలో శాశ్వత జీవితంను ప్రసాధించుటకు దేవుడు ఏర్పాటు చేసిన చెలిమకు సమీపంనకు చేరుకున్నారన్నది కూడ నిజమే. కాని నీళ్ళు త్రాగడం ఇంకా మిగిలియున్నది. కావున అతడు మిమ్ము సంతృప్తులను చేయుటకై దేవుని దయాదక్షణ్యాల తో ప్రాధేయపడుదు." నీళ్ళు త్రాగించును, దాహం తీరునంత వరకు త్రాగించును. వారు (అ) మరల ఇట్లనిరి. "ఎందుకనగా దేవుని దయా దక్షణ్యాలు లేనిదే ఏది సాధ్యం కాదు. ఈ చెలిమ నుండి సేదతీరిన వారు నాశనం కారని నేను నమ్ముతున్నాను. ఎందుకనగా ఈ నీరు జీవితంను ప్రసాదించును. వినాశనం నుండి రక్షించును. షైతాన్ దాడుల నుండి కాపాడును. ఈ చెలిమ నుండి ఏ విధముగా సేద తీర్చుకోగలము?. అందుకు మార్గమేమనగా రెండు హక్కులను చెల్లించమని అల్లాహ్ తాలా మీపై వేసిన బాధ్యతను నెరవేర్చడం. మనస్ఫూర్తిగా నెరవేర్చుము. ఆ రెండు హక్కులలో ఒకటి దేవుని హక్కు, రెండవది దేవుని ప్రాణుల హక్కు."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 184-185)

తమ కార్యకలాపాలను అల్లాహ్ తాలా బోధనలకు అనుగుణముగా నిర్వహించమని, నన్ను విశ్వసించిన తరువాత మీ ప్రార్థనల ప్రామాణికములను మెరుగు పర్చుకోవలెనని, దేవుని ప్రాణుల హక్కులను చెల్లించు ప్రామాణికములను కూడ ఉన్నతముగా చేసుకోవలెనని, అలా కానిచో మరే ఇతర మార్గము ద్వారా మీరు పొందవలసిన స్థాయిలో దేవుని అనుగ్రహమును పొందలేరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఎంతో స్పష్టముగా తెలియజేసినారు. ఆ చెలిమ నుండి సేద తీర్చుకొనుటకు మనం మన ప్రాధన్యతలను మార్చుకోవలసి యుండును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ (రజి) ఒక సందర్భములో "ఈ చెలిమ నుండి సేదా తీర్చుకొనుట ఇంకా మిగిలియున్నది అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ప్రస్తావించారు. ఇందుకు అభిముఖుడను బహుశా నేను కాదు గాదా!." అని ఆందోళనను వ్యక్తపర్చిరి.

(హఖాయిఖుల్ ఫుర్ఖాన్ సంపుటి 4, పుట 126)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ స్థాయిని గూర్చి మనందరికి తెలుసు. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి (రజి)కి చాలా గౌరవాన్ని ఇచ్చేవారు. అలాంటి వారే ఇలాంటి ఆందోళనకు గురి అయినచో ఇక మనం ఏ స్థాయిలో అందోళన చెందాలి?. ఆ చెలిమ నుండి సేదా తీరుటకు ఏ స్థాయిలో మనం ప్రయత్నించాలి?. మనం ఏ విధముగా బైఅత్ హక్కును నెరవేర్చగలము? అని ఒక్కసారి ఆలోచించుకోవాలి.

కావున అల్లాహ్ తఆలా హక్కు చెల్లించుటకు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుట ఎంతో ముఖ్యము. అల్లాహ్ తఆలా ప్రార్ధన హక్కులు చెల్లించినామా లేదా అని గమనించుట చాలా ముఖ్యము. ఆరాధించుటయే మన జీవిత లక్ష్యమని అల్లాహ్ తఆలా తెలిపెను. ఈ విషయంను అతడిట్లు తెలిపెను. وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنْسَ إِلَّا لِيَعْبُدُونِ అనగా నేను జిన్నాతులను, మానవులను కేవలం నా ప్రార్ధన కొరకే పుట్టించినాను. అల్లాహ్ తాలా ఇక్కడ మన జీవిత లక్ష్యమును తెలియజేసినాడు. అంతేగాని రమజాన్ మాసపు చివరి జుమా సల్పి నీవు నా ఆదేశమును పాటించావని, నా ఆరాధనల హక్కును చెల్లించావని అల్లాహ్ తాలా తెలుపలేదు. పైగా అతడు ఇదొక శాశ్వత బాధ్యత అని, మీరు తెలివి తేటలు పొందినప్పటి నుండి తుది శ్వాస వరకు విడుచు వరకు ఆచరిస్తు ఉండవలెనని అతడు తెల్పినాడు. అంతేగాని సంవత్సరములోని ఒక్క జుమానే ముఖ్యమని భావించకూడదు. ప్రతి జుమా ముఖ్యమైనదేనని భావించవలెను. మరల అల్లాహ్ తాలా జుమా నమాజ్‌ను సల్పుమని ప్రత్యేక శ్రద్ధను కల్పించినాడు, కాని మీరు కేవలం జుమా నమాజ్ సల్పి నా హక్కును చెల్లించినారని లేదా నమాజ్‌లు సల్పుచూ నా హక్కును చెల్లించువారు అయినారని, వీటి ద్వారా తనకు ప్రయోజనం చేకూరిందని అల్లాహ్ తాలా ఎక్కడ చెప్పలేదు. వాస్తవానికి అల్లాహ్ తాలాకు మన నమాజ్‌ల, మన జుమాల, మన దైవస్మరణల అవసరం ఏమాత్రం లేదు. అల్లాహ్ తాలా మరల ఇలా తెలిపెను. మీరు జుమా కొరకు వచ్చినప్పుడు ,నమాజ్‌లు సల్పుచున్నప్పుడు, జుమా ప్రసంగంను వినుచున్నప్పుడు ఒక సమయం వచ్చును. ఆ సమయంలో భక్తుడు యాచించుచున్న దానిని అల్లాహ్ తాలా ఆమోదించును. అనగా నిషేధిత విషయాలు గాకుండా మానవుడు అల్లాహ్‌ను ఏది కోరిన అల్లాహ్ అతనికి దానిని ప్రసాదించును.

(సహి బుఖారి, కితాబుల్ జుమా, బాబ్ ఫి స్సఅతిల్లతి ఫి యౌముల్ జుముఅతి, హదీస్ 852)

ఇక ఆ ఘడియ, ఆ సమయం ఏదేని ప్రత్యేక జుమా కొరకు మాత్రమే కేటాయించకుండా అన్ని జుమాల కొరకు కేటాయించడమైనది. ఒక సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమా ప్రాముఖ్యతను సూచించుచు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా, ప్రళయ దినమును విశ్వసించే ప్రతి వ్యక్తిపై జుమా రోజున జుమా నమాజ్ చదువుట ను అల్లాహ్ తాలా విధిగాంచెను. కాని రోగి, ప్రయాణికుడు, స్త్రీ, బానిసకు మినహాయింపు గలదు. ఎందుకనగా వీరందరు తప్పని పరిస్థితులలో ఉందురు. వారికి కొన్ని తప్పని పరిస్థితులు ఎదురవుతాయి. అనంతరం ఇట్లనిరి. ఆట పాటలు, వ్యాపారము వలన జుమాను నిర్లక్ష్యమం చేసిన వ్యక్తి పట్ల అల్లాహ్ తఆలా కూడ నిర్లక్ష్యముగా వ్యవహరించును. నిశ్చయముగా అల్లాహ్ తఆలా స్వయం పోషకుడు, మహా సంస్తుతికి సమర్థుడు. (కంజూలుల్ ఆమాల్ సంపుటి 7, పుట 726, కితాబు స్వాలాత్, హదీస్ 21120, ప్రచురణ మూసతుర్రిసాలతు 1985)

మనదంటు ఏదియును అల్లాహ్ తాలాకు అవసరంలేదు. అతడే స్వయముగా ప్రసాదించువాడు. కాని అతనిని స్తోత్రించడం ఒక విశ్వాసి లక్షణం. మరల హుజూర్ (స) ఇట్లు తెల్పిరి. " జుమా రోజున పుణ్యములకు ప్రతిఫల శాతం ఎన్నో రెట్లు పెరుగును." (కంజూలుల్ ఆమాల్ సంపుటి 7, పుట 712, కితాబు స్వాలాత్, హదీస్ 21257, ప్రచురణ మూసతుర్రిసాలతు 1985).

అల్లాహ్ తాలా ఆదేశాలకు, ఉపదేశాలకు అనుగుణముగా నడుచుకోవడంను మించిన ఏదేని సత్కార్యము గలదా?. కావున అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించు ఒక విశ్వాసి అతని ఆదేశాలకు అనుగుణముగా ఆచరించవలెను. జుమా నమాజ్‌ను సల్పడం కూడ అతని ఆదేశాలలో ఒక ఆదేశం. అదే విధముగా నమాజ్‌ల వైపు, ప్రార్ధనల వైపు శ్రద్ధ ఏర్పడుచున్నచో ఇది కూడ ఒక గొప్ప సత్కార్యమే అనబడును. అదే విధముగా ఒక విశ్వాసికి అల్లాహ్ తాలా చాలా పుణ్యమును ప్రసాదించును. ఒక విశ్వాసి కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకే సత్కార్యములు చేయును, ప్రార్ధనలు చేయును, జుమా నమాజ్‌లో పాల్గొనును. అంతేగాని ప్రాపంచిక ప్రాధాన్యతలకు ప్రాముఖ్యతనివ్వడు. అనవసరంగా జుమాను వీడువారిని గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు హెచ్చరిక చేసెను. "జుమాను అనవసరంగా విడిచిన వ్యక్తిపేరు కర్మలలో దాంబికునిగా వ్రాయబడును." (కంజూలుల్ ఆమాల్ సంపుటి 7, పుట 730, కితాబు స్వాలాత్, హదీస్ 21144, ప్రచురణ మూసతుర్రిసాలతు 1985)

మరల హుజూర్ (స) ఇట్లనిరి. "సోమరితనముతో మూడు జుమాలను వరుసగా విడిచిన వ్యక్తి హృదయమును అల్లాహ్ తఆలా మూసివేయును." (సున్ అబూ దావూద్, కితాబుస్వాలాత్, బాబుత్తష్దీద్ ఫి తరకల్ జుముఅతి హదీస్ 1052)

ఇదెంతో ఆందోళనకరమైన విషయము. ఎందుకనగా హృదయమును మూసివేసినప్పుడు పుణ్యముల అవకాశము తగ్గిపోవును. ఆ తరువాత బలవంతముగా నమాజ్‌ల కొరకు రావడం, జుమాలో పాల్గొనడం దాంబికత్వమునకు భీజం వేయును. కావున ఇది చాలా భయంకరమైన స్థితి. ఇటువైపు చాలా శ్రద్ధను చూపవలసి యున్నది. మరో సందర్భమున హుజూర్ (స) ఇట్లు హెచ్చరించిరి. " ఒక వ్యక్తి స్వర్గమునకు అర్హుడైనను జుమాలో వెనుకబడి పోవుచున్నచో అతడు స్వర్గము నుండి కూడ దూరమై పోవును." (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 6, పుట 752, ఉల్లేఖులు సమ్రత్ బిన్ జందబ్ (రజి) హదీస్ 20373, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1998)

ఒక వ్యక్తి చాలా సత్కార్యములు చేయును. అవి అతనిని స్వర్గమునకు తీసుకువెళ్ళుటకు అర్హుడిని చేయును. కాని అతడు వహించే నిర్లక్ష్యం వలన అతడు నెమ్మది నెమ్మదిగా స్వర్గం నుండి కూడ దూరమవుతు పోవును. అనేక సందర్భములలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమాలో పాల్గొనాలని ఆదేశించడమే కాక అనవసరంగా జుమాలో పాల్గొనని వారిని కూడ హెచ్చరించినారు. రమజాన్ చివరి జుమాను మీరు చదివినచో మీరు క్షమించబడుతారని ఏ ఒక్క చోట కూడ తెలుపలేదు. కాని నేను ఇంతకు ముందు తెల్పినట్లుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉపదేశంలో " ఎవరైతే వ్యాపారం కొరకు, ప్రాపంచిక కోరికల కొరకు, తమ పనుల కొరకు జుమా నమాజ్‌ను చదువకుండా వదిలివేయునో అతని పట్ల కూడ అల్లాహ్ తాలా నిర్లక్ష్యముగానే వ్యవహరించును."అని గలదు. కేవలం జుమాలను గూర్చియే హెచ్చరించకుండా ప్రార్ధనల హక్కులను చెల్లించుట కూడ ఒక విశ్వాసి లక్షణమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు. ఒక నమాజు నుండి మరో నమాజ్ కొరకు తపన పడుచు నిరీక్షించువారు, ఒక జుమా నుండి మరో జుమా కొరకు ఆత్రుతతో నిరీక్షించువారు, ఒక రమజాన్ నుండి మరో రమజాన్ కొరకు వ్యాకులతతో నిరీక్షించువారే ప్రార్ధనల హక్కులను చెల్లించు వారని, అంతేగాని ప్రాపంచిక ప్రయోజనాల కొరకు, పనుల కొరకు జుమాలను, నమాజ్‌లను వృధా చేయువారు ప్రార్ధనల హక్కులను చెల్లించువారు కాదని హుజూర్ (స) నిర్ధారించిరి. కావున మన ప్రార్ధనల గురించి మనము తపన పడవలసిన అవసరమున్నది. సరైన ప్రాధాన్యతలను ఎంచుకోవలసి యున్నది. అల్లాహ్

తఆలాను పొందుటకు గట్టిగా కృషి చేయాల్సిన అవసరమున్నది. అల్లాహ్ తఆలాను పొందుటకు అతని వాస్తవ స్థాయిని, విలువను, గౌరవమును సరిగ్గా గుర్తించవలసి యున్నది. అలా కాకుండా కేవలం నోటి మాటలతో మనం అతనిని పొందలేము.

కాని మనము మన ఆచరణలను గమనించుకున్నచో మనము అల్లాహ్ తాలా వాస్తవ స్థాయిని, విలువను, గౌరవమును సరిగ్గా గుర్తించలేదని స్పష్టమగును. మనకు ఖచ్చితమైన అవగాహన ఉన్నదని తెల్పుటకు మన ఆచరణలు అందుకు అనుగుణముగా లేవు. పైగా మనం కేవలం మన స్వీయ ప్రయోజనాల కొరకే దుఆలు చేసుకుంటున్నాము. ఒకవేళ అల్లాహ్ తాలాను పొందుట కొరకే మనం దుఆలు చేయువారమైనచో మన దుఆలలో నిలకడ వుండవలెను. అంతేగాకుండా కేవలం జుమాల కొరకే కాకుండా ఐదు పూటల నమాజుల కొరకు కూడ మస్జిదుకు వెళ్ళాలనే ఆకాంక్ష మన హృదయాలలో కలుగవలెను. కాని నేను చెప్పినట్లు మనకు ఈ విషయంలో సరియైన అవగాహన లేనే లేదు. మనము తాత్కాలిక, తక్షణ అవసరము కొరకు ఎక్కువ దృష్టి సారిస్తాము. కాని శాశ్వతమైన, అరుదైన, భవిష్యత్తు ప్రయోజనాల అవసరాలకు మాత్రం ద్వితియ ప్రాధాన్యతనిస్తాము. పైగా తమ తాత్కాలిక ప్రాపంచిక ప్రయోజనాల కోసం నమాజ్‌లను, జుమాలను మనం వదిలివేస్తుంటాము. తరువాత దేవున్ని క్షమాణలు కోరుదాం, అల్లాహ్ తాలా క్షమించును, ఇందు కోసం అంతగా ఎందుకు బాధపడాలి?. ప్రస్థుతం ఈ ప్రాపంచిక పనులను పూర్తి చేసుకుందాం అని భావిస్తుంటారు. ఈ కొనుగోలు దారుడు చేయి దాటి వెళ్ళకుండా చూసుకోవాలి. ఒకవేళ ఇతడు చేయిజారి పోయినచో మరల వచ్చునో, రాకపోవునో అని వ్యాపారస్థుడు ఆలోచించును. అదే విధముగా ఒకవేళ ఏదేని తమ పని కొరకు ఒక ఉన్నత అధికారి వద్దకు వెళ్ళినచో అతడు మంచిగా ఉన్నప్పుడే తమ పనులను చేయించుకోవాలని. అలా కాకుండా నాకు నమాజ్ సమయమైనది, జుమా సమయమైనది, నేను నమాజ్‌కు వెళ్ళి వస్తాను, జుమాకు వెళ్ళి వస్తాను అని తెల్పినచో అతడు ఎక్కడ అయిష్టమును వ్యక్తపర్చునో, నాకు చేకూరవలసిన ప్రయోజనాలు అక్కడ చేరకుండా నిలిచిపోవునో అని ఆలోచిస్తుంటారు. ఒకవేళ ఇలాంటి ఆలోచనలు కల్గినచో మన ప్రాధాన్యతలు పూర్తి భిన్నముగా ఉన్నవని అర్థం. దేవుని ప్రీతిని పొందే ప్రాధాన్యతలపై ప్రాపంచికతను పొందే ప్రాధాన్యతలే భారమై ఉన్నట్లగును. అల్లాహ్ తాలాకు భిన్నముగా ద్వితియ స్థాయిని ఇవ్వవలసిన ఎన్నో ప్రాపంచిక కోరికలకు మనం ప్రథమ స్థానంను కేటాయిస్తున్నాము. అల్లాహ్ తాలాకు చిన్న స్థానంను కేటాయిస్తూ ప్రాపంచిక కోరికలకు అగ్రస్థానంను కల్పిస్తున్నాము. అంతేగాకా మనము అల్లాహ్ తఆలాను విస్మరించి అతని ఆదేశములపై ప్రాపంచిక కోరికలకు ప్రాధాన్యత నిచ్చినప్పుడు అల్లాహ్ తఆలా కూడ అటువంటి సోమరుల పట్ల నిర్లక్ష్యము వహించునని, ఒక వ్యక్తి స్వర్గమునకు అర్హుడైనను అతడు చూపించే నిర్లక్ష్యం వలన అట్టి స్వర్గమును కోల్పోవునని ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన విషయమును మనం మర్చిపోవుచున్నాము. కావున నా వ్యాపారమైనను, నా పనులైనను అల్లాహ్ తఆలా అనుగ్రహముతోనే శుభకరమగునని, అల్లాహ్ తఆలా అనుగ్రహముతో శుభము లభించునప్పుడు అల్లాహ్ తఆలా హక్కును మొదట చెల్లించుటకు ఎందుకు ప్రయత్నించకూడదు? అని ప్రతి విశ్వాసి ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. ఈ సూత్రమును ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవలెను. ఈ విషయమును మనము అర్థం చేసుకున్నచో కేవలం రమజాన్ మాసంలోనే కాకుండా ప్రతి రోజు ఐదు పర్యాయముల నమాజ్‌ల కొరకు, జుమాల కొరకు నమాజ్ సల్పువారితో నిండి యుండును. నిండిపోవడమే గాకుండా మన మస్జిద్‌లు చిన్నవై పోవును. దాసున్ని దేవునికి సమీపున్ని చేయుటకే హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరించినారు. ఇదే వారి అవతరణ ఉద్దేశము. తమను తాము అల్లాహ్‌కు సన్నిహితులుగా చేసుకోవడం, అతనితో అనుబంధమును పెంచుకోవడం, అతడి నిజమైన దాసుడిగా మారిపోవడం, మన నమాజ్‌లు, మన జుమాలు, మన ఉపవాస దీక్షలు, మన పండుగలు అన్నియు దేవుని ప్రీతిని పొందనవై, దేవున్ని పొందునవై యుండవలెను. ఇదే మన బైఅత్ యొక్క ముఖ్యోద్దేశము. అదే విధముగా రమజాన్ మాసంలో ప్రతి విశ్వాసి ఒక ప్రత్యేక శ్రద్ధతో తమ సత్కార్యముల, ప్రార్థన ప్రామాణికాన్ని మెరుగు పర్చుకొని, వాటిపై స్థిరముగా నిలబడాలని, తదుపరి వచ్చు రమజాన్‌లో గతంలో కన్న ఎక్కువ ప్రామాణిక స్థాయిని మెరుగు పర్చుకొనుటకు ముందడుగు వేయాలి కాని, వెనుకడుగు వేయకూడదని , రమజాన్ మాసం తరువాత మరల గత బలహీనతలు విశ్వాసిపై ఆవహించకూడదనే ఉద్దేశముతోనే అల్లాహ్ తాలా ప్రతి సంవత్సరము రమజాన్ అను ఒక మాసమును ఏర్పాటుచేసెను. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ విషయమునే ఈ విధముగా ప్రస్తావిస్తూ "మన గడిచిన రోజు కంటే గడుస్తున్న రోజు మెరుగైనది కానిచో మనము నిజమైన విశ్వాసులము కాదు" అని మనపై స్పష్టము చేసిరి.

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 138)

పై ఉపదేశము దృష్ట్యా చూసినచో నేడు మనము జుమాకు వీడ్కోలు చెప్పటానికి ఇక్కడ ఏకమవలేదు. తమ సత్కార్యములలో, అల్లాహ్ తఆలా ప్రేమలో వేయబడు అడుగును దృఢపర్చుకొనుటకై, అందుకు దుఆ చేయుటకై మనమిక్కడ ఏకమైనాము. ఇకపై మనము అల్లాహ్ తఆలాతో ప్రేమలో ఎల్లప్పుడు ముందడుగు వేస్తూనే ఉండాలని నేడు మనము ప్రతిజ్ఞ చేయవలెను. ఇన్‌షాఅల్లాహ్. దేవుని ప్రీతిని పొందవలసిన ప్రాధాన్యత పట్ల అవగాహన ఉన్నప్పుడే, దేవుని విలువ పట్ల గల పరిజ్ఞానం ఉన్నప్పుడే, సర్వ శక్తులకు మూలము, చెలిమ అల్లాహ్ తఆలా అని గుర్తించినప్పుడే, పనులన్నిటిని ఉత్తమ రీతిలో పూర్తి చేయుటకు ఉత్తమ సాధనమని గ్రహించినప్పుడే ఈ ప్రతిజ్ఞ, ఈ దుఆపై నిలిచి ఉండలము. అలా కాకుండా ఆట పాటలకు, వ్యాపారములకు అల్లాహ్ తాలా కంటే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చినచో అది పిల్లల చేష్టలనబడును. పిల్లలకు వజ్రవైఢుర్యాల విలువ తెలియదు కాబట్టి, వాటిని రంగురంగుల సీసపు గోలీలని భావించి వాటితో గోలీల ఆట ఆడుకుంటారు. ఒక దానితో మరొక దానిని కొట్టుతుంటారు. అలా చివరికి ఎవరికి ఎక్కువ గోలీలు వచ్చునో వారే గెలిచిన వారనబడుదురు. అందుకే వారు ఆ వైఢ్రవైఢుర్యాలతో కూడ గోలీలు ఆడుకుంటారు.

హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అనుహు ఒక విషయాన్ని ఈ విధముగా తెల్పినారు. బహుశా హజ్ యాత్ర కొరకు

| హ్జ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాక్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

నేను ముంబాయిలో ఓడ కోసం వేచి యున్నాను. ఆ కాలంలో సముద్రపు ప్రయాణాల ద్వారా హజ్ యాత్ర చేసేవారు. అందుకే ఓడలపై హజ్ యాత్రలకు వెళ్ళేవారు. హుజూర్ (రజి) ఇట్లు తెల్పిరి. ఆ వేచి యున్న సమయంలో ఒక వ్యక్తి నాకు ఈ విషయమును తెలిపెను. కొన్ని రోజుల క్రితం ఒక వజ్రాల వ్యాపారి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్ళుచుండగా అతని వజ్రాలు క్రింద పడిపోయినవి. బహుశా అవి 100 వరకు ఉంటాయి. అందులో కొన్ని చిన్న వజ్రాలు, కొన్ని పెద్ద వజ్రాలు గలవు. ఆ వ్యాపారి కేంద్రస్థాయి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా, ఉన్నతాధికారులు క్రింది పోలీస్ స్టేషన్స్‌లన్నింటికి సమాచారం నందించి, వాటిని వెదికి పట్టుకొమ్మని , ప్రజలపై దృష్టి పెట్టి ఉండమని ఆదేశాలు జారి చేసినారు. కొన్ని రోజుల తరువాత ఒక వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వచ్చి పిల్లలు ఈ వజ్రాలతో ఆడుచున్నారని కొన్ని వజ్రాలను తీసుకవచ్చి అప్పగించెను. అప్పుడు ఆ బాలలను పోలీస్ అధికారులు ప్రశ్నించగా, ఆ బాలుడు కాగితంలో మలచి క్రిందపడి ఉండగా నేను తీసి చూశాను. వీటిని నేను గోలీలుగానే భావించాను. అందుకే వీటితో ఆడుకుంటున్నాను అని సమాధానమిచ్చెను. మొత్తానికి ఆ బాలుడు వాటిని సీసపు గోలీలుగా భావించి ఆడుకోసాగెను. మరల ఆ పోలీస్ ఉన్నతాధికారులు మిగిలినవి ఎక్కడ అని ప్రశ్నించగా, నేను వాటిని మా వీధిలో ఉన్నటువంటి మిగిలిన పిల్లలకు పంచిపెట్టాను అని సమాధానమిచ్చెను. వాస్తవానికి అవి కొన్ని లక్షల రూపాయల విలువ చేసే వజ్రాలు, కాని ఆ బాలునికి వాటి విలువ తెలియకపోవడంతో వాటిని సీసపు గోలీల వలే ఆడుకోసాగెను. మరల హజ్రత్‌ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెల్పిరి. ఒకవేళ ఆ వజ్రాలు ఆ బాలుని తండ్రికి దొరికినచో వాటిని అతడు దాచిపెట్టుకునేవాడు, ఆ ప్రాంతాన్ని వదిలి పెట్టి మరొక ప్రాంతానికి వెళ్ళి, వాటిని విక్రయించి సుఖముగా జీవించేవాడు. కాని ఆ బాలుడికి వాటి విలువ తెలియదు గనుక వాటిని మిగిలిన పిల్లలకు పంచిపెట్టెను. ఒకవేళ అతనికి తీపి పదార్థపు ఉండలు దొరికినచో వాటిని వజ్రాలు పంచి పెట్టినంత సంతోషముగా పంచి పెట్టక పోవును.లా బాలుడిని మిగిలిన పిల్లలు నాకు కూడ ఆ గోలీలను ఇవ్వమని అడిగినప్పుడు ఈ బాలుడు అవివేకంతో నా వద్ద మొత్తం 105 గోలీలు ఉన్నాయి. వీటన్నింటిని నేను ఏమి చేసుకోను, మీరు కూడ కొన్ని గోలీలను తీసుకోండని పంచిపెట్టి ఉండవచ్చు. అతని తీయని నేతి ఉండలు దొరికినచో ఎన్నడు వాటిని ఇతరులకు పంచిపెట్టేవాడు కాదు. నేనే వాటిని తింటాను అని సమాధాన మిచ్చేవాడు. అతని దృష్టిలో తీయని నేతి ఉండలకు ఎక్కువ విలువ గలదు. చాలా ముఖ్యమైనవి. అంతేగాని సీసపు గోలీలకు అతని దృష్టిలో ఎలాంటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత లేనేలేదు.

ఇదే విధముగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరొక కథనమును ఈ విధముగా వినపించిరి. ఒక వ్యక్తి అడివిలో నుండి నడుచుకుంటూ వెళ్ళుచున్నాడు. అతని తిను పదార్థాములన్నియు అయిపోయినవి. అతడు ఆకలితో అలమడించి పోవుచున్నాడు. జీవిస్తాననే నమ్మకం కూడ కోల్పోయాడు. అతనికి దారిలో ఒక సంచి దొరికింది. అందులో వేంచిన ధాన్యపు గింజలు లేదా మరేదైన తిను పదార్థములు ఉండ వచ్చునని సంతోషించుచుండెను. అతడు వెంటనే ఆ సంచిని పట్టుకొని ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కత్తితో ఆ సంచిని తెరిచి చూడగా అందులో విలువైన వైజ్ర వైఢుర్యములు గలవు. అతడు ఎంతో అసహనంతో ఆ సంచిని విసిరి వేసెను. ఆ సమయంలో అతనికి వైజ్ర వైఢుర్యాల కన్న పిడికెడు ధాన్యపు గింజలు లేదా కొన్ని రొట్టే ముక్కలకే అధిక ప్రాధాన్యత ఉండెను. కావున ఒక వస్తువు విలువ దాని అవసరాన్ని బట్టి, దానిని ఉపయోగించు కోవలసిన విధానపు అవగాహనను బట్టి ఉంటుంది. కొందరు వ్యక్తులు తమ ఆలోచనలకు, అవసరాలకు అనుగుణముగా ప్రాధాన్యత నిస్తుంటారు. చిన్న వస్తువుల అన్వేషణలో బయలు దేరుతారు. కాని చాలా విలువైన, ప్రధానమైన విషయాలలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తుంటారు. (ఖుత్బాతే మహమూద్ సంపుటి 20, పుట 494-495, జుమా ప్రసంగం, నవంబర్ 3, 1939)

అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకోవడంలో కన్న తమ ప్రాపంచిక కోరికలను నెరవేర్చుకొను విషయంలో ఇలాంటి ఉదాహరణలు అధికముగా కనిపిస్తుంటాయి. ఇలాంటి పనులకు పాల్పడేవారు ప్రపంచములో చాలా మందే వున్నారు. వారు చేయు దుఆలలో కూడ ఈ ప్రాపంచిక దోరణియే ఎక్కువగా కనిపిస్తుంది. సరైన అవగాహన లేనందున లేదా వాటిని గూర్చి సరిగా తెలియనందునే వారు ముఖ్యమై, ప్రాధాన్యమైన అంశాలను వదిలిపెడుతారు. అల్ప వస్తువులను మానవుడు తన కొరకు ప్రధానమని భావించును. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) దుఆలను యాచించు ప్రాధాన్యతలను గూర్చి చాలా గొప్ప విధానమును తెల్పినారు. ఆ విధానమును తెలియజేయుటకు ముందు నేను కూడ కొన్ని విషయాలను ప్రస్తావించదలిచాను. దుఆలను గూర్చి నన్ను కొందరు ప్రశ్నిస్తుంటారు. మేము దుఆ చేస్తాము, చాలా రోధనతో దుఆ చేస్తాము కాని ఆమోదించబడదని కొందరు నన్ను అడుగుతారు. నేను వారికి ఇచ్చు సమాధానమేమనగా,ఈ సూక్తి ఆధారముగా నేనిట్లు సమాధాన మిస్తుంటాను. ఈ సూక్తిని నేను రమజాన్ మొదటి ఖుత్బాలో కూడ చదివితిని. ఇక్కడ అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. నేను నా దాసుల సమీపములోనే వున్నాను. వారి దుఆలను వింటాను. అల్లాహ్ తఆలా ఇట్లనెను. أُجِيبُ دَعْوَةَ الدَّاعِ إِذَا دَعَانِ فَلْيَسْتَجِيبُوا لِي وَلْيُؤْمِنُوا بِي لَعَلَّهُمْ يَرْشُدُونَ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఈ సూక్తిని వివరించుచు ఇట్లనిరి. ఇక్కడ దావతద్దాయి అనగా ప్రతి పిలుచువాడు కాదు. అల్లాహ్ తఆలా కొరకు ఉపవాసము లుంటూ, ఫర్జ్ నమాజులను సలుపుచు, దైవ స్మరణ చేయుచు, తమ నమాజులు, జుమాలను రక్షించుకొంటూ, రాత్రి పూట వినమ్రతతో అల్లాహ్ తఆలాను పిలుచువారు దావతద్దాయి అనబడుతారు. నిస్సందేహంగా అద్దాయి అనగా ప్రతి పిలుచువాడు కూడ కావచ్చును. కాని ఇక్కడ రమజాన్ ఆధారంగా వచ్చినందున తమ ప్రార్థనలను అల్లాహ్ తఆలా కొరకు ప్రత్యేకం చేయువారే ఇక్కడ ప్రస్తావించబడిరి. వారు తమ ప్రార్థనలను రమజాన్ వరకు పరిమితం చేయకుండా, వారి ప్రార్థనలు సంవత్సరమంతా కొనసాగిస్తుంటారు. వీరు ప్రాపంచిక కోరికల కొరకు దుఆ చేయరు. అల్లాహ్ తఆలాను పొందుటకు దుఆ చేస్తారు. అన్నిటిని మరచి కేవలం నా సామీప్యము కొరకు దుఆ చేసినప్పుడు నేను వారి దుఆలను తప్పక






స్వీకరిస్తాను. నన్ను కలిసేందుకు తపన పడేవారిని నేను తప్పక కలుస్తాను అని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) అద్దువాయికి ఈ విధముగానే విశ్లేషణ చేశారు. దీని అర్థం అల్లాహ్ తాలా తెల్పినట్లుగా వారు నన్ను (అల్లాహ్‌ను) పొందుటకు ప్రయత్నిస్తుంటారు. కావున ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగానే తెల్పినాడు. వ ఇజా సఅలక ఇబాది అన్నీ, అనగా నేను ఎక్కడ ఉన్నాను? అని నా గురించి ప్రశ్నించెదరు. నన్ను పొందాలని ప్రయత్నిస్తుంటారు. రొట్టెలు కావాలని అడుగరు, ఉద్యోగం కావాలని అడుగరు, మరే ప్రపంచ కోరికలను కోరుకోరు, వారు కేవలం అల్లాహ్ ఎక్కడ ఉన్నాడు అని మాత్రమే ప్రశ్నిస్తుంటారు. మేము అల్లాహ్‌ను కలువాలని కోరుకుంటున్నాము అని అడుగుతుంటారు. అల్లాహ్ తాలా మరల ఇలా తెలిపెను. వారు నన్ను కలుసుకొనుటకు ఆత్రుతో ఉన్నారు. అలాంటి వారికి నేను తప్పకుండా కలుస్తుంటాను. అంతేగాని ఉద్యోగం, రొట్టెలు, ధనమును, సంబంధాలను కోరుకొను వారి దుఆలను నేను తప్పక వింటాను. వీటిని ఆశించువారు మేము చాలా రోదిస్తూ దుఆలు చేశాము కాని మా దుఆలను అల్లాహ్ తాలా ఆలకించలేదు అని నాతో చెప్పి బాధ పడుతుంటారు. వాస్తవానికి ఈ కోరికలను కోరు వారు కూడ తాత్కాలిక భక్తినే ప్రదర్శిస్తుంటారు. వారి కోరికలు నెరవేరునంత వరకే వారు భక్తి శ్రద్ధలను ప్రదర్శిస్తూ ప్రార్థనలు, దుఆల చేస్తుంటారు. వారి తాపత్రయం కూడ కొన్ని రోజుల వరకే పరిమితమై ఉంటుంది. అల్లాహ్ మేమెంతో రోధనతో దుఆ చేసినాము కాని అల్లాహ్ తఆలా ఆమోదించలేదని కొందరు వ్రాస్తారు. నేను మీ ప్రాపంచిక దుఆలన్నిటిని ఆమోదిస్తాను, దుఆలను వింటానని అల్లాహ్ తఆలా ఎక్కడా చెప్పలేదు. కాని పవిత్ర మార్పులు సృష్టించుకొని అల్లాహ్ తఆలాను పొందుటకు, అతనిని కలిసేందుకు దుఃఖముతో మనము దుఆ చేసినచో నేను తప్పక వింటానని అల్లాహ్ తఆలా తెలిపెను. అనంతరం అతనిని నా మిత్రునిగా చేసుకొని నేను అతనికి తోడుగా నిలుస్తాను. అతని కోరికలను పూర్తి చేయుదును, అతని శత్రువుతో యుద్ధము చేయుదును.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఈ విధముగా తెల్పిరి. కొన్ని అంశాల పదాలు బహిర్గతం కావు, కాని వాటి వరుస క్రమంలోనే భావ రూపంలో దాగి ఉంటాయి. ఇక్కడ కూడ ఈ విధముగానే భావ రూపంలో దాగి యున్నది. అద్దువాయి అనగా ఇక్కడ ప్రతి దుఆ చేయువాడు అని అర్థం కాదు. కేవలం దేవుని సాన్నిహిత్యం కోసం తపన పడువారు మాత్రమే. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. నా భక్తులు నా వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చినప్పుడు వారిలో ఒక ఆత్రుత, అభిమానం రెండు కలుగుతాయి. నా దేవుడు ఎక్కడ ఉన్నాడు? అని వారు ఆవేదనలతో పిలుస్తుంటారు. నీవు వారితో ఇట్లనుము. నేను నన్ను పిలుచువారి పిలుపును తిరస్కరించను, నేను తప్పకుండా వారి దుఆలను ఆలకిస్తాను.

(ఖుత్బాతే మహ్‌మూద్ సంపుటి 20, పుట 500-501, జుమా ప్రసంగం నవంబర్ 3, 1939).

ప్రాపంచిక విషయాల కొరకు ప్రజలు చాలా దుఆలు చేస్తుంటారు, అవి స్వీకరించబడవు. ఫలితముగా నేను తెల్పినట్లుగా వారు నిరాశకు గురవుతుంటారు. ఉదాహరణకు ఉద్యోగం కోసం అన్వేషించువారు, చాలా మంది వినతులు చేసుకుంటారు. ఒకరి కంటే మరొకరు అర్హులై ఉండవచ్చును, వారికి ఉద్యోగం లభిస్తుంది. మేము చాలా తపనతో దుఆ చేసినాము అని కొందరు అంటూ ఉంటారు, బహుశా వీరి కంటే వారు ఎక్కువ తపనతో దుఆ చేసి ఉండవచ్చును కదా!. అందువలన వారికి ఉద్యోగం వచ్చి ఉండవచ్చును. అదే విధముగా ఇతర ప్రాపంచిక వ్యవహారములు. ప్రాపంచిక సామార్థ్యం తక్కువ ఉన్నప్పుడు ఉద్యోగం ఒకటి, రెండు ఉండే ఉండవచ్చును. తక్కువనే ఉంటాయి కదా!. అలాగే ఇతర వస్తువులు కూడ తక్కువ స్థాయిలోనే ఉండి ఉంటాయి.

ఒకటి రెండే బహుశా ఉండవచ్చును. కాని అల్లాహ్ తాలా అనుగ్రహములు అనంతమైనవి. వాటికి ఎలాంటి హద్దులు ఉండవు. కావున మనం దేవునితో దేవుడా! నాకు నీవే కావాలని యాచించినచో అతడు ప్రతి ఒక్కరికి లభించును. తపనతో, అల్లాహ్ ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొనువారై ఉండడం అందుకు నిబంధన. ఈ విషయమునే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మీరుకూడ నా ఆదేశాలను పాటించండి. దేవుని వైభవమును, గౌరవమును గుర్తించాలి. వజ్రాలను గుర్తించాలి. వాటిని సీసపు గోలీలుగా భావించకూడదు. ఇలాంటి అభిప్రాయమును కల్గి ఉన్నప్పుడే మనకు అల్లాహ్ తాలా దక్కును. అల్లాహ్ తాలా దక్కిన వారికి ప్రపంచపు అన్ని అనుగ్రహములు, శుభములు లభించును. కావున దేవుని ప్రతి ఆదేశమును ఆచరించడం మానవుని కర్తవ్యం. సంవత్సరములో కేవలం ఒక మాసమునే ప్రార్థనల కొరకు కేటాయించకూడదు. రమజాన్ మాసపు చివరి జుమానే దుఆల ఆమోదిత జుమాగా భావించకూడదు. అల్లాహ్ తాలాపై పూర్తి విశ్వాసాన్ని కల్గి ఉండాలి. అల్లాహ్ తాలాకు ఎన్నడు ద్రోహం చేయకూడదు. అప్పుడే మనం మార్గదర్శకం పొందువారిలో లెక్కింపబడుతాము. ఇలాంటి వారిని గూర్చియే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. వారి మిత్రుడు, రక్షకుడు అల్లాహ్ తాలాయే అగును. వారి అవసరాలన్నింటిని అతడే నెరవేర్చును. ఇదే దేవుని వాగ్దానం.

మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించినప్పుడు మన ప్రార్థనల ప్రమాణములను పెంచుకొనుట మన కర్తవ్యము. ఈ రమజాన్‌లో ఏ ప్రమాణములకు మనము చేరుకున్నామో లేదా చేరుకొనుటకు ప్రయత్నించినామో అంతకంటే దిగజారకుండా జాగ్రత్తపడుట మన బాధ్యత. తమ నమాజుల ప్రమాణములను కూడ పెంచుకోండి. జుమాలలో కూడ క్రమం తప్పకుండా పాల్గొనండి. అల్లాహ్ తఆలా ఆదేశములను నమ్మవలెను. అల్లాహ్ తఆలాతో అల్లాహ్ తఆలాను పొందుటకు యాచించేవారిలో చేరుటకు సదా కృషి చేయండి. అనగా మాకు అల్లాహ్ తఆలా లభించాలని దుఆ చేయవలెను. మన నమాజులు, ప్రార్థనలు అల్లాహ్ తఆలాతో భేటి అగుటకు ఉపయోగపడవలెను. ఈ ప్రమాణములను పొందుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ః(ఆమీన్)

### ఉప శాఖల వార్షిక సమావేశాలు, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భారత్ దేశపు ఉపశాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమా అల్లాహ్) కొరకు జాతీయ స్థాయిలలో సమావేశాలు జరుపుకొనుటకు దివి, 18, 19, 20 అక్టోబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా ఉపశాఖల సభ్యులు, సభ్యురాల్లు ఖాదియాన్‌లో నిర్వహించ బడుచున్న ఈ ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనుటకు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము పొందుటకు భాగ్యము కల్గించు గాకా! జజాకుముల్లాహ్.

# జుమా ప్రసంగము

నేటి నుండి మరల బద్రి అనుచరుల ప్రస్తావన మొదలు పెట్టుచున్నాను. వీరిలో మొదటి పేరు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్‌నకు హ్రజత్ ము'తబ్ బిన్ ఉబైద్ రజియల్లాహు అన్హు అఖ్యాఫి సోదరులు. (తల్లి ఒకరై తండ్రి వేర్వేరు అయిన సోదరులు) హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్, హ్రజత్ ము'తబ్ బిన్ ఉబైద్ బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. రజీ సంఘటన రోజున ఈ ఇద్దరు సోదరులు అమరులైరి. హిజ్రి మూడవ సంవత్సరంలో అజల్, ఖారహ్‌కు చెందిన కొందరు వ్యక్తులు వచ్చి మనవి చేయగా వారికి ధర్మము నేర్పుటకు, పవిత్ర ఖుర్ఆన్, ఇస్లామీ శాసనము బోధించుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరుగరు మరొక కథనము ప్రకారము పది మందిని పంపిన వారిలో హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ కూడ యుండిరి.

రజీ సంఘటన గురించి హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 4వ సంవత్సరంలో తమ పది అనుచరుల బృందమును సిద్ధము చేసిరి. వారికి ఆసిమ్ బిన్ సాబిత్‌ను న్యాయకునిగా నియమించిరి. గుప్తముగా వెళ్లుచు మక్కా సమీపమునకు చేరి ఖురైష్ స్థితిగతులను తెలుసుకోవాలని ఆదేశించిరి. ఇంకా ఈ బృందము బయలు దేరకముందే అజల్, ఖారహ్‌కు చెందిన కొందరు వ్యక్తులు వారి వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనిరి. 'మా తెగలలో చాలా మంది ఇస్లాం వైపు ఆకర్షితులగుచున్నారు. మా వెంట కొందరిని మీరు పంపినచో వారు మాకు ఇస్లాం గురించి వివరించగా మేము ఇస్లాం స్వీకరించవచ్చును.

**సయ్యద్నా అమీరుల్ మమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 07 జూన్ 2019 ( 07 ఎహ్‌సాన్ 1398 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

నేటి నుండి మరల బద్రి అనుచరుల ప్రస్తావన మొదలు పెట్టుచున్నాను. వీరిలో మొదటి పేరు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్‌నకు హ్రజత్ ము'తబ్ బిన్ ఉబైద్ రజియల్లాహు అన్హు అఖ్యాఫి సోదరులు. (తల్లి ఒకరై తండ్రి వేర్వేరు అయిన సోదరులు) హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్, హ్రజత్ ము'తబ్ బిన్ ఉబైద్ బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. రజీ సంఘటన రోజున ఈ ఇద్దరు సోదరులు అమరులైరి. హిజ్రి మూడవ సంవత్సరంలో అజల్, ఖారహ్‌కు చెందిన కొందరు వ్యక్తులు వచ్చి మనవి చేయగా వారికి ధర్మము నేర్పుటకు, పవిత్ర ఖుర్ఆన్, ఇస్లామీ శాసనము బోధించుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరుగరు మరొక కథనము ప్రకారము పది మందిని పంపిన వారిలో హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ కూడ యుండిరి. హుజీల్ తెగ స్థిరాస్థి అయిన హిజాజ్ చెలిమ అనగా రజీ ప్రాంతమునకు వీరు చేరినప్పుడు హుజీల్ తెగస్తులు మోసమునకు పాల్పడుచు ఈ అనుచరులను చుట్టుముట్టిరి. కుట్రపూరితంగా వీరితో యుద్ధము చేసిరి. వీరిలోని 7 గురు అనుచరుల పేర్లు ఇట్లు గలవు.

హ్రజత్ ఆసిమ్ బిన్ సాబిత్, హ్రజత్ ముర్‌సద్ బిన్ అబూ ముర్‌సద్, హ్రజత్ ఖుబైబ్ బిన్ అదీ, హ్రజత్ ఖాలిద్ బిన్ బకీర్, హ్రజత్ జైద్ బిన్ దస్నా, హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్, హ్రజత్ ము'తబ్ బిన్ ఉబైద్. వీరిలో హ్రజత్ ముర్‌సద్, హ్రజత్ ఖాలిద్, హ్రజత్ ఆసిమ్, హ్రజత్ ము'తబ్ బిన్ ఉబైద్ సంఘటనా స్థలంలోనే మృతి చెందిరి. హ్రజత్ ఖుబైబ్, హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్, హ్రజత్ జైద్ చేతులెత్తేయగా అవిశ్వాసులు వారిని బంధించి, వారిని మక్కా వైపు తీసుకొని పోవుచుండిరి. మక్కా నుండి ఐదు మైళ్ల దూరాన వున్న జుహ్‌రాన్ లోయ అయిన ప్రాంతమునకు వీరు చేరుకున్నప్పుడు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ తమ తాడు విడిపించుకొని, తమ ఖడ్గము చేత పట్టుకొనిరి. ఈ అనూహ్య పరిస్థితిని చూచిన అన్యారాధకులు వెనక్కి జరిగి వారిని రాళ్లతో కొట్టడం మొదలు పెట్టిరి. తుదకు వారు అమరులైరి. వారి సమాధి జుహ్‌రాన్‌లో గలదు. రజీ సంఘటన హిజ్రి 36 నెల అనగా సిఫర్‌లో సంభవించినది.

రజీ సంఘటన గురించి హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 4వ సంవత్సరంలో తమ పది అనుచరుల బృందమును సిద్ధము చేసిరి. వారికి ఆసిమ్ బిన్ సాబిత్‌ను న్యాయకునిగా నియమించిరి. గుప్తముగా వెళ్లుచు మక్కా సమీపమునకు చేరి ఖురైష్ స్థితిగతులను తెలుసుకోవాలని ఆదేశించిరి. ఇంకా ఈ బృందము బయలు దేరకముందే అజల్, ఖారహ్‌కు చెందిన కొందరు వ్యక్తులు వారి వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనిరి. 'మా తెగలలో చాలా మంది ఇస్లాం వైపు ఆకర్షితులగుచున్నారు. మా వెంట కొందరిని మీరు పంపినచో వారు మాకు ఇస్లాం గురించి వివరించగా మేము ఇస్లాం స్వీకరించవచ్చును'. సమాచారము తెలుసుకునేందుకు మక్కాకు పంపుటకు సిద్ధము చేసిన బృందమునే ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరి వెంట పంపిరి. అనంతరం వీరు అసత్యులని తేలినది. వాస్తవానికి వీరు బనూ లిహ్యాన్ చెప్పినందున మదీనా వచ్చిరి. వీరు తమ నాయకుడు సుఫ్యాన్ బిన్ ఖాలిద్ హత్యకు ప్రతీకారము తీర్చుకొనుటకు ఇలా కుట్ర పన్నిరి. అనగా ఈ సాకుతో మదీనా నుండి కొందరు ముస్లిములు బయలు దేరినచో వారిని హతమార్చవచ్చునని భావించిరి. ఇలా సహకరించినందుకు బనూ లిహ్యాన్ వారు అజల్, ఖారహ్ ప్రజలకు చాలా ఒంటెలను బహుమతిగా ఇస్తామని వాగ్దానము చేసిరి. అజల్, ఖారహ్ తిరుగబాటుదారులు అస్ఫాన్, మక్కాకు మధ్యలో చేరినప్పుడు ముస్లిములు మాతో వస్తున్నారు మీరు ప్రతీకారము తీర్చుకొనుటకు రాగలరని బనూ లిహ్యాన్ వారికి రహస్యముగా సమాచారము పంపించిరి. బనూలిహ్యాన్ తెగవారు వంద మంది విల్లుకారులతో కూడిన రెండు వందల యువకులను పంపించిరి. అనగా వారు పిలవగానే వచ్చిరి. ముస్లిములను వెంబడించుచు వారు రజీ ప్రాంతములో తారసపడిరి. వీరు వివేకముతో వ్యవహరించుచు ఎదురు దాడికి సిద్ధమగుటకు ఒక పర్వతమునెక్కిరి. మోసమును అనుచితముగా భావించని అవిశ్వాసులు మీరు క్రిందికి దిగండి మేము మిమ్ములను హతమార్చమని గట్టి వాగ్దానము చేయుచున్నామని మాటిచ్చిరి. మేము మీ వాగ్దానమును నమ్మలేమని ఆసిమ్ సమాధానమిచ్చిరి. అనంతరం ఆసిమ్ ఆకాశము వైపు చూస్తూ ఇట్లనిరి. ఓ అల్లాహ్! నీవు మా పరిస్థితిని చూస్తున్నావు. తన ప్రవక్తకు మా ఈ స్థితిని తెలుపుము. అనంతరం ఆసిమ్, వారి సహచరులు పోరాడిరి. యుద్ధము చేయుచు చిరివరికి అమరులైరి. కేవలం ఖుబైబ్ బిన్ అదీ, జైద్ బిన్ దస్నా, అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ మిగిలిపోయిరి. వాస్తవానికి వీరిని సజీవంగా బంధించాలని అవిశ్వాసులు భావించిరి. కనుక వారిట్లనిరి. ఇప్పుడు మీరు క్రిందికి దిగి రాండి. మేము మీకు ఎలాంటి నష్టము కలిగించమని

మేము మీతో వాగ్దానము చేయుచున్నాము. ఈ సారి వీరి వాగ్దానమును ముస్లిములు నమ్మి క్రిందికి దిగి వచ్చిరి. క్రిందికి రాగానే వీరిని అవిశ్వాసులు తమ బాణములతో బంధించిరి. ఇలా మీరు వాగ్దాన భంగమునకు పాల్పడుచున్నారు. ఇక ముందు ఇంకా మీరేమేమి చేస్తారో తెలియదని ముస్లిములనిరి. వారితో వెళ్లుటకు అబ్దుల్లాహ్ నిరాకరించిరి. కావున అవిశ్వాసులు వారిని కొంత దూరము వరకు గుంజుకుంటూ పోయిరి. కాని అనంతరం హతమార్చి అక్కడే విసిరేసిరి. ఒక కథనము ప్రకారము అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ తమ చేతులు విడిపించుకొని యుద్ధమునకు సిద్ధమైరి. అప్పుడు వారు వారిని రాళ్లతో కొట్టి హతమార్చిరి. ఖుబైబ్, జైద్‌ను తమ వెంట మక్కా వైపు తీసుకెళ్లిరి. అక్కడికి చేరుకొని వారిని ఖురైషీయులకు విక్రయించిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ అవిశ్వాసులతో ముందుకు వెళ్లుటకు నిరాకరించినందున అవిశ్వాసులు వారిని అక్కడే హతమార్చిరి.

రెండవ అనుచరుల పేరు హజ్రత్ ఆఖిల్ బిన్ బకీర్. హజ్రత్ ఆఖిల్ బనూసాద్ బిన్ లైస్ తెగకు చెందినవారు. హజ్రత్ ఆఖిల్ గత నామము ఘాఫిల్‌గా యుండెను. వీరు ఇస్లాం స్వీకరించిన తర్వాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి ఆఖిల్ అని పేరు సూచించిరి. వీరి తండ్రి బకీర్ మూర్ఖత్వ కాలములో హజ్రత్ ఉమర్ తాత ముత్తాతలు నఫీల్ బిన్ అబ్దుల్ ఉజ్జాకు ప్రతిపక్షముగా యుండిరి. వారి సోదరులందరు బనూ నఫీల్‌నకు ప్రతిపక్షముగా యుండిరి. హజ్రత్ ఆఖిల్, హజ్రత్ ఆమిర్, హజ్రత్ అయాజ్, హజ్రత్ ఖాలిద్ నలుగురు సోదరులు బకీర్ కుమారులు. వీరందరు కలిసి దారె అర్ఖమ్‌లో ఇస్లాం స్వీకరించిరి. దారె అర్ఖమ్‌లో మొట్ట మొదట ఇస్లాం స్వీకరించింది వీరే. హజ్రత్ ఆఖిల్, హజ్రత్ ఆమిర్, హజ్రత్ అయాజ్, హజ్రత్ ఖాలిద్ మక్కా నుండి మదీనాకు ప్రస్థానమునకు బయలు దేరినప్పుడు తమ కుటంబ సభ్యులందరిని ప్రోగు చేసుకొని వెళ్లిరి. కనుక మక్కాలో వారి కుటుంబీకులెవరు మిగల లేదు. ఇలా వారి గృహముల తులుపులు మూసివేయబడెను. వీరందరు మదీనాలో హజ్రత్ రఫాఅ బిన్ అబ్దుల్ మున్జిర్ గృహములో బస చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆఖిల్, హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్‌ను సోదరులుగా చేసిరి. వీరిద్దరు బదర్ యుద్ధములో అమరులైరి. ఇబ్నె ఇస్‌హాఖ్ ఇట్లనిరి. నలుగురు సోదరులు కలిసి బదర్ యుద్ధములో పాల్గొన్నట్లు హజ్రత్ అయాస్, వారి సోదరులు తప్ప మాకెవరు తెలియదు.

జైద్ బిన్ అస్లమ్ ఇట్లనిరి. అబూబకీర్ కుమారుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్! మా సోదరికి ఫలానా వ్యక్తితో వివాహము జరిపించండి. బిలాల్ గురించి మీ అభిప్రాయమేమిటి? అని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. వారికి హజ్రత్ బిలాల్ రజి గురించి సంతృప్తి లేనందున తిరిగి వెళ్లిపోయిరి. రెండవ సారి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్! మా సోదరికి ఫలానా వ్యక్తితో వివాహము జరిపించండి. బిలాల్ గురించి మీ అభిప్రాయమేమిటి? అని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. వారు మరల అలాగే తిరిగి వెళ్లిపోయిరి. మూడవ సారి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు వేడుకొని. ఓ రసూలుల్లాహ్! మా సోదరికి ఫలానా వ్యక్తితో వివాహము జరిపించండి. బిలాల్ గురించి మీ అభిప్రాయమేమిటి? అని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. ఇంకా ఇట్లనిరి. స్వర్గవాసుడైన వ్యక్తి గురించి మీ అభిప్రాయమేమిటి? కావున అప్పుడు వారు తమ సోదరి వివాహము హజ్రత్ బిలాల్‌తో చేయించిరి.

మరో అనుచరుని పేరు హజ్రత్ జైద్ బిన్ హార్స. వీరి తండ్రి పేరు హార్స బిన్ షర్‌హీల్‌తో పాటు హార్స బిన్ షర్‌హబీల్ అని కూడ అంటుంటారు. వీరు బనూ ఖజాఅ తెగకు చెందినవారు. హజ్రత్ జైద్‌ను బాల్యములోనే వారి తల్లి తన వెంట తీసుకొని అమ్మగారింటికి వచ్చేసిరి. అక్కడి నుండి బనూ ఖైన్ ప్రయాణికులు వెళ్లుచుండిరి. ప్రయాణములోనే గుడారము వేసి వుండగా అక్కడి నుండి వారు హజ్రత్ జైద్‌ను అపహరించి బానిసగా మార్చి ఒకాజ్ జాతరలో హకీమ్ బిన్ హజామ్‌నకు నాలుగు వందల దిర్‌హమ్‌లకు విక్రయించిరి. హకీమ్ బిన్ హజామ్ తన అత్తమ్మ (తండ్రి సోదరి) హజ్రత్ ఖదీజ బిన్తె ఖువైలద్‌నకు హజ్రత్ జైద్‌ను అందజేసిరి. అనంతరం తమ బానిసలందరితో పాటు హజ్రత్ జైద్‌ను కూడ హజ్రత్ ఖదీజా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అప్పగించిరి. హజ్రత్ జైద్ తప్పిపోవండంతో వారి తండ్రి హార్సకు చాలా బాధపడిరి. కొంత కాలము తర్వాత బనూ కలబ్‌నకు చెందిన కొందరు వ్యక్తులు హజ్ చేయటకు మక్కా వచ్చిరి. వారు హజ్రత్ జైద్‌ను గుర్తు పట్టిరి. హజ్రత్ జైద్ వారితో ఇట్లు సమాచారమందించిరి. నేను ఖానా కాబా సమీపములో బనూ ముఆద్ వంశమునకు చెందిన ఒక మర్యాదగల కుటుంబములో వుంటున్నాను. కావున మీరు బాధపడవలసిన అసవరం లేదని నా కుటంబానికి చెప్పండి. కావున వారు వెళ్లిన తర్వాత వారి తండ్రికి సమాచారమందించిరి. అప్పుడు వారి తండ్రి ఇట్లనిరి. కాబా దేవుని ప్రమాణముగా! అతడు నా కొకుడేనా? ప్రజలు వారికి ముఖ కవలికలు, గుర్తులు వివరించిరి. అనంతరం వారి తండ్రి హార్స, చిన్నాన కాబ్ మక్కాకు బయలు దేరిరి. మక్కాలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని పరిహారము తీసుకొని తన కుమారుడు హజ్రత్ జైద్‌ను విడిచిపెట్టాలని వేడుకొనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే జైద్‌ను పిలిచి అతని అభిప్రాయమడగగా హజ్రత్ జైద్ తన తండ్రి, చిన్నానతో వెళ్లుటకు నిరాకరించిరి. ఈ సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లు వివరించిరి. బానిసలందరికి స్వతంత్రత ఇస్తున్నానని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటించగా ఇతర బానిసలందరు వెళ్లిపోయిరి. కాని తర్వాత వారి సల్లం కుమారునిగా ప్రసిద్ధులైన హజ్రత్ జైద్ బిన్ హార్స మాత్రం వెళ్లలేదు. వారు తమరి వద్దకు వచ్చి మీరు నాకు స్వేచ్ఛ ప్రకటించిరి. కాని నేను స్వతంత్రతను ఇష్టపడడం లేదు. నేను మీ వద్దనే వుంటాను. ఇప్పుడు నువ్వు స్వంతంత్రుడైనందున తమ స్వదేశానికి వెళ్లి తమ బంధు మిత్రులను కలువమని వారు పట్టుబట్టిరి. కాని హజ్రత్ జైద్ ఇట్లు వేడుకొనిరి. ఏ ఆప్యాయతలు, ప్రేమానురాగాలు మీరు చూపినారో వాటి వలన అందరికంటే ఎక్కువ ప్రియులు నాకు మీరే. జైద్ ఒక ధనిక కుటుంబమునకు చెందినవారు. కాని బాల్యములో దోపిడీదారులు వారిని అపహరించి, మరొకరికి విక్రయించిరి. ఇలా చివరకు వారు హజ్రత్ ఖదీజా చెంతకు చేరుకొనిరి. వారి తండ్రి, వారి చిన్నాన వారిని అన్వేషణకు బయలుదేరి వెతుకుచు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఇట్లనిరి. మీ మంచితనము, ఉపకారమును విని మీ వద్దకు వచ్చినాము. మా కుమారుడు మీ వద్ద బానిసగా వున్నాడు. మీరు అడిగిన ధర చెల్లించటానికి మేము సిద్ధంగా వున్నాము. కాని మీరు అతణ్ణి విడిచిపెట్టండి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీ కుమారుడు నా బానిస కాదు. నేనెప్పుడో అతనికి స్వేచ్ఛనిచ్చితిని. అనంతరం వారు జైద్‌ను పిలిపించి ఇట్లనిరి. నిన్ను తీసుకెళ్లడానికి నీ తండ్రి, చిన్నాన వచ్చినారు. నేను నీకు స్వేచ్ఛనిచ్చినాను. కావున నీవు నా బానిస కాదు. నువ్వు వీరితో వెళ్లవచ్చును. హజ్రత్ జైద్ ఇట్లనిరి. మీరు నాకు స్వతంత్రతనిచ్చినారు. కాని నాకు స్వేచ్ఛ ఇష్టం లేదు. నేను నన్ను మీ బానిసగా భావించుచున్నాను. అనంతరం వారిట్లనిరి. నీ తల్లి చాలా బాధపడుచున్నది. నీ తండ్రి, చిన్నాన ఎంతో దూర ప్రయాణము చేసి ఇబ్బందులు పడి నిన్ను తీసుకెళ్లుటకు వచ్చినారు. కావున నువ్వు వీరితో వెళ్లిపో. జైద్ తండ్రి, చిన్నాన చాలా నచ్చజెప్పిరి. అయినను జైద్ వారితో వెళ్లుటకు నిరాకరించిరి. మీరు నిస్సందేహంగా నా తండ్రి, చిన్నానలే. మీతో నాకు ప్రేమ గలదు. కాని వీరి సల్లంతో ఏర్పడిన బంధమును ఇక నేను తెంచుకోలేను. వీరిని విడిచి నేను బ్రతకలేను. జైద్ ఇలా మాట్లాడినప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఖానాకాబాకు వెళ్లి జైద్ చూపించిన ప్రేమానురాగాల వలన నేటి నుండి అతడు నా కుమారుడని ప్రకటించిరి. అప్పుడు జైద్ తండ్రి, చిన్నాన చాలా ఆనందపడి సంతోషంగా తిరిగి వెళ్లిపోయిరి. ఎందుకనగా అతడు చాలా ఆనందము, సుఖముతో జీవితము గడుపుచున్నాడని వారు చూచిరి. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవర్తనల వైభవమేమనగా జైద్ విశ్వసనీయత చూపించినప్పుడు

వారు సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అసాధారణ రీతిలో ఉపకారమును ప్రదర్శించిరి.

ఈ సంఘటన గురించి సీరత్ హజ్రత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇంకా ఇట్లు వివరములు గలవు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతడు నా వారసుడుగును, ఇతని వారసుడను నేనగుదును. ఆ రోజు నుంచి హజ్రత్ జైద్, జైద్ బిన్ ముహమ్మద్ అనబడిరి. కాని ప్రస్థానము తర్వాత ఇతరుల కుమారులను తమ కుమారులుగా నామకరణం చేయడం ధర్మబద్ధము కాదని అల్లాహ్ తఆలా ఆదేశించినందున అప్పటి నుండి మరల జైద్ బిన్ హార్స అని పిలువబడిరి. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆప్యాయతలో తేడా రాలేదు. గతము మాదిరిగా ఈ విశ్వసనీయుడైన సేవకునితో వ్యవహరించడమేకాక రోజు రోజుకు అభివృద్ధి చెందినది. జైద్ మృతి చెందిన తర్వాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవకురాలైన ఉమ్మె ఐమన్‌తో పుట్టిన జైద్ కుమారుడు ఉసామా బిన్ జైద్‌తో వారు అలాగే ప్రేమానురాగాలతో వ్యవహరించిరి. జైద్ విశిష్టతలలో ఒక విశిష్టత ఏమనగా అనుచరులందరిలో వీరి నామము మాత్రమే స్పష్టంగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించబడెను. హజ్రత్ జైద్ పెద్ద సోదరులైన హజ్రత్ జబిల్లాను మీరిద్దరిలో ఎవరు పెద్ద అని అడగగా వారిట్లనిరి. జైద్ నా కంటే పెద్దవారు. కాని నేను వారి కంటే ముందుగా జన్మించినాను అంతే. అనగా హజ్రత్ జైద్ ఇస్లాం స్వీకరించుటలో నా కంటే ముందున్నందున వారే గొప్పవారని దీని అర్థము. హజ్రత్ బరా ఇట్లనిరి. హజ్రత్ జైద్‌తో నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. انت اخونا ومولنا అనగా నువ్వు నా సోదరుడవు, నా మిత్రుడవు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. నలుగురికి వారితో చాలా దగ్గరి సంబంధముండెను. హజ్రత్ ఖదీజా వారి సతీమణి, అలీ వారి చిన్నాన వరుస సోదరుడు, జైద్ వారు స్వేచ్ఛనిచ్చిన బానిస, అబూబకర్ వారి మిత్రులు. వారు సల్లం అబద్ధం చెప్పలేరనే నిదర్శన వారి విశ్వాసానికి మూలమయ్యెను.

తాయిఫ్ ప్రయాణములో హజ్రత్ జైద్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట యుండిరి. అక్కడ సఖీఫ్ తెగవారుండిరి. హజ్రత్ అబూతాలిబ్ మృతిచెందిన తర్వాత ఖురైషీయులు మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హింసించడం మొదలు పెట్టిరి. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం జైద్ బిన్ హార్సను వెంటబెట్టుకొని తాయిఫ్ వెళ్లిరి. ఇది నబ్వీ 10వ సంవత్సరంలోని సంఘటన. షవ్వాల్ నెలలోని ఇంకా కొన్ని రోజులు మిగిలి వుండగా వారు పది రోజుల వరకు తాయిఫ్‌లో వుండిరి. అప్పుడు వారు తాయిఫ్‌లోని నాయకులందరిని కలిసిరి. కాని ఒక్కరు కూడ వారి సందేశమును స్వీకరించలేదు. తమ యువకులు వారి సందేశమును స్వీకరిస్తారని వారికి అనుమానము కలిగినప్పుడు వారిట్లనిరి. ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మీరు మా నగరమును వీడి మీ సందేశమును ఆమోదించే ప్రాంతానికి వెళ్లండి. అనంతరం దుష్టులను వారిపై ఉసుగొల్పిరి. వారు రాళ్లతో వారిని కొట్టిరి. వారి రెండు పాదరక్షలు రక్తముతో నిండి ప్రవహించుచుండెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై విసరబడుచున్న రాళ్లను హజ్రత్ తమపై తీసుకునేవారు. కావున హజ్రత్ జైద్ తలపై చాలా గాయాలయ్యెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ సంఘటన వివరములు ఇంకా వున్నవి. కావున వచ్చే ఖుత్బాలో ప్రస్తావింతును.

(గత సంచిక తరువాత) ఇంకా వారిట్లు వ్రాసిరి. నాకు బాగ గుర్తున్న విషయమేమనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన తరువాత వారిని స్నానం చేయించి, తెల్లటి వస్త్రములో చుట్టివేయడం జరిగింది. అలాంటి సమయంలో గాలి వీచినప్పుడు వస్త్రము లేదా మీసాలు ఆ గాలికి కదులుతుంటాయి. ఆ దృశ్యంను చూసిన కొందరు అనుచరులు పరుగెత్తుకుంటూ నా వద్దకు వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు బ్రతికే యున్నారు. వారి వస్త్రలు కదలడం మేము చూశామని కొందరు, వారి మీసాలు కదులుతుండగా మేము చూశామని మరి కొందరు, వారి వెంట్రుకలు కదులుతుండగా మేము చూశామని మరి కొందరు తెలుపసాగిరి.

ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పార్థివ దేహం ఖాదియాన్ తీసుకొచ్చినప్పుడు దానిని తోటలోని ఒక గృహములో పెట్టబడెను. అప్పుడు బహుశా 8 లేదా 9 గంllల సమయము కావచ్చును. ఖ్వాజా కమాలుద్దీన్ గారు తోటకు వచ్చిరి. నన్ను ఒక ప్రక్కకు తీసుకెళ్ళి మియాం ! హజ్రత్ గారు మృతి చెందిన తర్వాత ఇప్పుడు ఏమగునో ఏమైనా ఆలోచించినావా? అని నన్ను ప్రశ్నించిరి. అందుకు నేను ఏదో జరగవలెను. కాని ఏమి జరగాలో దీని గురించి నేను ఏమియును చెప్పలేను అని సమాధానమిచ్చాను. అప్పుడు వారు "నా దృష్టిలో మనమందరం హజ్రత్ మౌల్వీ గారి (అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజి) బైఅత్ చేయవలెను" అని తెల్పిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇట్లనిరి. ఆ సమయంలో నాకు వయస్సు తక్కువగా ఉన్నందున, నేను పుస్తక పఠనం అధికముగా చేసిన కూడ నాకు పూర్తి అవగాహన లేనందున నేను ఖ్వాజా కమాలొద్దీన్ గారితో " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ తరువాత మరొకరి బైఅత్ చేయాలని ఎక్కడ చెప్పలేదు, అలాంటప్పుడు మనం హజ్రత్ మౌల్వీ గారి బైఅత్ ఎందుకు చేయాలి?" అని ఎదురు ప్రశ్నించాను. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. అల్ వసియ్యత్‌లో బైఅత్ చేయాలని లిఖించినారు, కాని ఆ సమయంలో నా ఆలోచనల అటువైపు వెళ్ళలేదు. మరల హుజూర్(రజి) ఇట్లనిరి. నా సమాధానం విన్న తరువాత ఖ్వాజా గారు నాతో వాదోపవాదనలు చేస్తూ " ఒకవేళ ఈ సమయంలో మనం ఒకరి హస్తముపై బైఅత్ చేయనిచో మన జమాఅత్ నాశనమగును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణం తరువాత కూడ ఈ విధముగానే కొనసాగింది కదా! అక్కడున్న వారందరు హజ్రత్ అబూబకర్ (రజి) హస్తముపై బైఅత్ చేసినారు. (ఇది చాలా ముఖ్య విషయము. ఈ విషయాన్నే ఖ్వాజా గారు ఆ సమయంలో తెలియజేసినారు. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించిన తరువాత అందరు ఏకమై హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) బైఅత్ చేసి వారిని తమ ఖలీఫాగా ఎన్నుకొన్నారు.) కావున మనం కూడ ఏకమై ఒక వ్యక్తి బైఅత్ చేయవలెను, ఈ స్థాయికి హజ్రత్ మౌల్వీ గారు కాకుండా మన జమాఅత్‌లో మరెవరు అర్హులు కారు, పైగా మౌల్వి ముహమ్మద్ అలి గారి అభిప్రాయం కూడ ఇలాగే ఉంది, జమాఅత్ సభ్యులందరు మౌల్వీ గారి బైఅత్ చేయాలని వారు కూడ ఏకీభవిస్తున్నారు" అని తెల్పిరి. మరల హుజూర్ (రజి) ఇట్లు తెల్పిరి. తుదకు జమాఅత్ సభ్యులందరు ఏకగ్రీవంగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్‌ను మీరు సభ్యులతో బైఅత్ స్వీకరించగలరని మనవి చేసెను. అప్పుడు తోటలో అందరు సమావేశమైరి. సమావేశంలో హజ్రత్ ఖలీఫా అవ్వల్ ప్రసంగించుచు " నాకు ఇమామత్ కోరిక లేదు. మరొకరి బైఅత్ చేయగలరని నేను ఆశించుచున్నాను" అని తెల్పుచూ వారు (రజి) మొదట


## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

నా పేరును సూచించిరి. ఆ తరువాత మామా తాతా గారైన మీరు నాసిర్ నవాబ్ (రజి) గారి పేరును, ఆ తరువాత బావా గారు నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారి పేరును, ఆ తరువాత మరి కొందరి పేర్లను వారు ప్రస్తావించిరి. కాని ఈ పదవికి మీరే సమర్థులని మేమందరం ఏకగ్రీవంగా వేడుకొంటిమి. కావున అందరు వారి బైఅత్ చేసిరి. (ఖిలాఫతే రాషిదా, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 15, పుట 489-491)

కొన్ని కథనముల ప్రకారము అల్‌వసియ్యత్ పత్రిక మేరకు అందరం ఒక విధేయతార్హుడైన ఇమామ్‌ను ఎన్నుకోవాలని, ఇందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ పేరును సూచించుచు కూడ ఖ్వాజా గారు ఒక కరపత్రము ముద్రించిరి అని కూడ తెలిసింది. మొత్తానికి ఇది వారి ముందు ఆలోచన. పరిస్థితులకు అనుగుణముగా తమ లక్ష్యమును నెరవేర్చుకొనుటకు ముందు నుండే వారు ఇలా ఆలోచించారు. అందుకే వీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ బైఅత్ మాత్రము చేసిరి. కాని మనసులో ఖిలాఫత్ విధేయత పట్ల స్వచ్ఛమైన స్ఫూర్తి లేకుండెను. ఆపై వారు ఖిలాఫత్ కంటే ఎక్కువ అధికారాలు అంజుమన్‌కు ఏ విధముగా కలిగేటట్లు చూడాలని తరచుగా ఆలోచించేవారు. తద్వారా అన్జుమన్ ద్వారా సర్వాధికారాలు కైవసం చేసుకోవాలని భావించేవారు. ఇది వారి లక్ష్యం. వారి ఆలోచనలను గూర్చి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా ఇన్‌హు మరల ఈ విధముగా తెల్పిరి. బైఅత్ తర్వాత ఇంకా 15,20 రోజులు గడవక ముందే (అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ బైఅత్ చేసి 15, 20 రోజులు గడవక ముందే,) ఒక రోజు మౌల్వీ ముహమ్మద్ అలీ గారు నాతో కలిసి మన జమాఅత్ వ్యవస్థ ఎలా కొనసాగునని ఏమైనా ఆలోచించినావా అని నన్ను అడిగిరి. అందుకు నేను " దీని గురించి ఇప్పుడు ఆలోచించుటకు ఏమున్నది. మనము హజ్రత్ మౌల్వీ గారి బైఅత్ చేసినాము కదా అని సమాధానమిచ్చాను. బదులుగా మౌల్వి ముహమ్మద్ అలీ గారు "అది భక్తికి సంబంధించిన విషయము. కాని జమాఅత్ వ్యవస్థ ఎలా కొనసాగును? అని ఆలోచించవలెను కదా? అని మరల తన అభిప్రాయంను వ్యక్తపర్చిరి. అప్పుడు నేను "ఇప్పుడీ విషయము ఆలోచించాల్సిన అవసరమే లేదు. ఎందుకనగా మనము ఒక వ్యక్తి బైఅత్ చేసినప్పుడు ఈ సంస్థను ఎలా నడిపించాలో అతనికే బాగా తెలియును. ఇందులో జోక్యము చేసుకోవాల్సిన అవసరం లేనే లేదు అని నేను ఖరాఖండిగా సమాధానమిచ్చాను. బదులుగా వారు మౌనము పాటించిరి. కాని ఇది ఆలోచించాల్సిన విషయమేనని మరల వ్యక్తపర్చిరి.

(ఖిలాఫతే రాషిదా, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 15, పుట 491)

అనగా వారికి సంతృప్తి కలుగలేదు. ఈ భిన్నాభిప్రాయాలతోనే వారి అంతర్గత స్థితి అర్థమవుతుంది. అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ బైఅత్ కూడ ఏదో స్వార్థముతో చేశారు కాని, మనస్ఫూర్తిగా చేయలేదు. అందుకే వారికి మనశ్శాంతి చేకూరలేదు. ఖిలాఫత్ బైఅత్ చేసినచో ఆంధోళన స్థితిని శాంతియుత స్థితిగా మారుస్తానని అల్లాహ్ తాలా వాగ్దానం చేసిన కూడ వారికి మనశ్శాంతి లభించలేదు. వారు సంపూర్ణ విధేయత వహించుటకు సిద్ధముగా లేకుండిరి. ఈ ఆధ్యాత్మిక వ్యవస్థను కూడ వారు ప్రాపంచికపరంగా నడపదలచిరి. అనంతరం ఫలితము కూడ వారు చూచిరి. పేరుకే కొందరున్నారు. వీరు సిద్ధము చేసుకున్న వ్యవస్థ ప్రకారము వీరి వెంట అతి కొద్ది మంది మాత్రమే అప్పుడున్నారు. ఖిలాపత్ వ్యవస్థ నీడన కొనసాగుచున్న జమాఅత్ నేడు అల్లాహ్ తఆలా కృపానుసారము 212 దేశములలో స్థిరపడినది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన సమయంలో శత్రువుల జమాఅత్ భవిష్యత్తును గూర్చి వారి అభిప్రాయాలను ఏ విధముగా వెల్లడించారో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) వాటిని ఇట్లు తెల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన తరువాత ఇక ఈ జమాఅత్ కనుమరుగై పోవునని, ఇకపై చందాలు రావని, జమాఅత్ అభివృద్ధి ఆగిపోవునని శత్రువులు సాధారణముగా ఆనందపడ సాగిరి. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొరకే చందాలు చెల్లించేవారని శత్రువులు భావించేవారు. కాని ఒకటి రెండు సంవత్సరాల తరువాత సంఖ్యా పరంగా, చందాల పరంగా, ప్రచార పరంగా జమాఅత్ అభివృద్ధి చెందడంను చూసిన శత్రువులు మాట మార్చుతూ " వాస్తవానికి మౌల్వీ నూరొద్దీన్ గారు జమాఅత్ చాలా పేరు గాంచిన పండితులు, జమాఅత్‌ను అభివృద్ధి చేయుచున్నది కూడ మౌల్వీసాహెబ్ గారు. మిర్జా సాహెబ్ గారి కాలంలో కూడ అన్ని పనులను మౌల్వీ సాహెబ్ గారే చూసుకునేవారు. కాని బాహ్యాముగా మాత్రం మిర్జా సాహెబ్ గారి పేరు ప్రస్తావించేవారు" అని ప్రచారం చేయడం ప్రారంభించారు. వాస్తవానికి ముల్లాలుగా చలామని అయ్యే వారందరు బాహ్య కార్యకలాపాలను చూసి ఆ కాలంలో కూడ మౌల్వీ సాహెబ్ గారే జమాఅత్‌ను ముందకు నడిపిస్తున్నారు అని భావించేవారు. అందుకే వారందరు మరియు ఇతర ప్రజలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ గారి కాలంలో జమాఅత్ అభివృద్ధి చెందడంను చూసి మాటను మార్చుతూ సంతోషంను వ్యక్తపర్చుతూ తాము ముందు నుండి చెప్పినదే నిజమైనదని ప్రజలను నమ్మించుటకు " జమాఅత్ కార్యకలాపాలన్ని నిర్వహించుచున్నది మౌల్వీ నూరొద్దీన్ గారు. కావున మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన తరువాత కూడ ఈ జమాఅత్ అభివృద్ధిలో ఎలాంటి వ్యత్యాసం ఏర్పడలేదు" అని ప్రచారం చేయసాగిరి. అనగా హజ్రత్ మౌల్వీ నూరొద్దీన్ (రజి) వలనే జమాఅత్ నడుస్తున్నదని వారి భావన. (ఖుత్బాతే మహమూద్, సంపుటి 21, పుట 713)

మరల గుజరాత్‌కు చెందిన ఒక మౌల్వీ విషయంను ప్రస్తావించుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా తెల్పిరి. " గుజరాత్ కు చెందిన కొందరు మిత్రులు నాకు ఆ విషయాన్ని ఇలా తెల్పినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందినప్పుడు అహ్లేహదీస్ మౌల్వీ ఒకరు మన జమాఅత్ మిత్రులతో ఇప్పుడు మీరు మా చేతికి చిక్కినారు. ఎందుకనగా ప్రతి ప్రవక్తృత్వం తరువాత ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగుతుందని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు. (మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ప్రవక్తగా విశ్వసిస్తారు, నిస్సందేహముగా ధర్మశాస్త్ర రహిత ప్రవక్తగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికం వలన ప్రవక్తృత్వం లభించినదని నమ్ముతున్నారు, కావున ఏ రకమైన ప్రవక్తృత్వమైన కాని మీరు విశ్వసించినందున ఇప్పుడు ఖిలాఫత్ ఏర్పడాలి.) మీలో ఖిలాఫత్ అనేది కొనసాగదు. మీరు అందరు ఆంగ్లేయులు, అందుకే మీరు ఖిలాఫత్‌ను గూర్చి ఆలోచించరు అని హేళన చేసేవాడు. కాని రెండవ రోజే టెలిగ్రామ్ ద్వారా ( ఆ కాలంలో టెలిగ్రామ్‌నే ఉపయోగించేవారు. పోస్ట్‌ఆఫీస్ ద్వారా ఈ టెలిగ్రామ్ అందించేవారు. కాని నేడు మాత్రం ఇంటర్‌నేట్ ద్వారా, ఫోన్ల ద్వారా, సమాచారాన్ని క్షణాలలో చేరవేయడం జరుగుతుంది. మొత్తానికి ఆ మిత్రులు తెల్పినట్లుగా రెండవ రోజు టెలిగ్రామ్ అందినది.) జమాఅత్ సభ్యులందరు హజ్రత్ మౌల్వీ నూరొద్దీన్ (రజి) గారిని తమ ఖలీఫా ఎన్నుకొని, వారి హస్తాలపై బైఅత్ చేసినట్లు సమాచారం అందినది. మన అహ్మదీయ మిత్రులు ఆ అహ్లేహదీస్ మౌల్వీకి ఈ విషయాన్ని తెలియపర్చగా, అతడు నూరొద్దీన్ సాహెబ్ గారు చదువుకున్న వారు, అందుకే వారు జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థను స్థాపించినారు. వారి తరువాత కూడ ఒకవేళ ఖిలాఫత్ కొనసాగినచో అప్పుడు చూద్దాం అని సమాధానమిచ్చెను. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా తెల్పిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ (రజి) మృతి చెందినప్పుడు , ఆ మౌల్వీ మరల ఇట్లనెను. ఆ కాలం వేరు, ఈ కాలం వేరు. ఇప్పుడు ఎవరైన ఖలీఫగా ఎన్నుబడినచో చూద్దాం అని హేళన చేసెను. మరల మిత్రులు తెల్పిరి. రెండవ రోజు మిత్రులకు జమాఅత్ సభ్యులు నా హస్తముపై బైఅత్ చేశారని మరల టెలిగ్రామ్ ద్వారా విషయం తెలియగా వారు ఆ మౌల్వీగారికి ఈ విషయంను తెల్పిరి. అందుకు ఆ మౌల్వీ పొండి! మీరు ఎవరికి అర్థం కావడం లేదు అని కోపగించుకొనెను. ( నబువ్వత్, ఖిలాఫత్ అప్నే వక్త్‌పర్ జహూర్ హోతీహై, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 242)

చివరికి విశ్వసించలేదు. కావున నేడు ఈ పరిస్థితి వలన వారిలో ఈర్ష్య, కక్ష మొ॥నవి రగులుతూనే ఉన్నాయి. నేను ముందుగా తెల్పినట్లుగా, గతంలో కూడ నేను ఈ విషయాన్ని ప్రస్తావించాను. ఐదవ ఉత్తరాధికారి ఎన్నిక సమయంలో ఒక మౌల్వీ తన అభిప్రాయమును వ్యక్త పర్చుతూ " ఎన్నిక విధానం మొత్తమును నేను పరిశీలన దృష్టితో చూశాను, చూడడానికి

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 11 JUL 2019 Issue No. 28

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

దేవుని సహాయ సహకారములు మీతోనే ఉన్నాయని అనిపిస్తుంది ” అని తెలిపెను. అంతగొప్ప సంకేతమును చూసిన తరువాత వారు విశ్వసించుటకు బదులుగా వ్యతిరేకతలో, ఈర్ష్య, అసూయ, కక్ష సాధింపు చర్యలలో ముందుకు వెళ్ళుతూనే ఉన్నారు. కాని అల్లాహ్ తఆలా అనుగ్రహము మేరకు ఖిలాపత్‌తో ముడిపడి వున్న జమాఅత్ అభివృద్ధి చెందుచున్నది. జమాఅత్ శాఖలు పెరుగుచున్నవి. ప్రపంచములో సుదూర దేశములలో యున్నటువంటి ప్రజలు కూడ ఖిలాఫత్‌తో విశ్వసనీయ సంబంధము కలిగివున్నారు. ఇందులో ముందడుగు వేయుచున్నారు.

ఖిలాఫత్‌తో మరియు జమాఅత్‌తో సంబంధమున్న వారికి అల్లాహ్ తఆలా మార్గదర్శనం కూడ చేయుచున్నాడు, వారిని ఖిలాఫత్ వైపు కూడ తీసుకొస్తున్నాడు. ఏ విధముగా తీసుకొస్తున్నాడు?. అనే విషయంను తెలుపుటకు ఇక్కడ నేను రెండు ఉదాహరణలను పేర్కొంటున్నాను. నేను ముందుగా తెల్పినట్లుగా అల్లాహ్ తాలా సహాయ సహకారములు మీ వెన్నంటు ఉన్నాయని మౌల్వీ స్వయముగా తెల్పినాడు. ఇది కూడ ఒక ఉదాహరణ. ఎందుకనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియమైన శిష్యులం మనం. అల్లాహ్ తాలా స్వచ్ఛమైన బోధనలను, నిజమైన విద్యను ప్రపంచములో వ్యాపింప జేసేవారము కూడ మనమే. ఘని బసావు ఒక సుదూర ప్రాంతదేశము. ఒక్కడ ఒక కూలి పని చేసుకొను మహిళ తన గాధను ఈ విధముగా వివరించుకున్నది. ఆ మహిళ ఒక రోజ స్వప్నంను చూసినది. ఆ స్వప్నంలో మన మిష్నరి ఇంచార్జ్ గారు ఆ మహిళకు ఒక పుస్తకమును అందించుతూ, మీ మోక్షమునకు ఈ పుస్తకమే మార్గమని తెల్పినారు. ఆ మహిళ ఇట్లు తెల్పినది. నేను ఆ పుస్తకమును తెరచి చూడగా అందులో ఒక ఫోటో గలదు. ఆ మిష్నరితో వీరు ఎవరు? అని నేను అడుగగా, వీరు ఐదవ ఉత్తరాధికారి, అల్లాహ్ తాలా వీరినే ఎన్నుకున్నాడు అని సమాధానమిచ్చిరి. ఉదయం కాగానే ఆ మహిళ మన మిష్నరి వద్దకు వచ్చి తన స్వప్నంను వినిపించగా మన మిష్నరిగారు ఆ మహిళతో నీ స్వప్నం చాలా స్పష్టమైనది. అల్లాహ్ తాలా స్వయముగా మీకు మార్గదర్శకం చేస్తున్నాడు అని తెలియజేసెను. అప్పుడు ఆ మహిళ దేవుని ప్రమాణం! నేను నేటి నుండి అహ్మదియ్యత్‌ను స్వీకరించుచున్నాను. అహ్మదీయుల ఖలీఫాను నిజానికి అల్లాహ్ తాలాయే ఎన్నుకున్నాడు. నేడు కొనసాగుతున్న ఈ ఖిలాఫత్‌ను అల్లాహ్‌తాలాయే కొనసాగిస్తున్నాడు. ఆ తరువాత వెంటనే ఆ మహిళ బైఅత్ చేసి అహ్మదీయులలో చేరిపోయినది. అప్పటి నుండి క్రమం తప్పకుండా జమాఅత్ కార్యక్రమాలలో పాల్గొనడం ప్రారంభినది. తమ శక్తి సామార్థ్యములకు అనుగుణముగా చందాలను చెల్లిస్తుంది. ఎంతో ధైర్యంతో ప్రచారం కూడ చేస్తున్నారు. అల్లాహ్ తాలా ఏ విధముగా ఆమేకు మార్గదర్శనం చేసినాడో ఆ విషయాన్ని స్వయముగా అందరికి తెలియజేస్తుంది.

అదే విధముగా మిసర్ దేశానికి చెందిన వ్యక్తి చాలా చెడులకు బానిసై పోయాడు. తగువులాటకు ముందుండేవాడు. వారు స్వయముగా ఇలా “ఎం.టి.ఏలో మీ జుమా ప్రసంగం వస్తుండగా చూడసాగాను, అలా నాకు ధార్మికత వైపు ఆసక్తి పెరిగింది. అలా నేను కూడ అహ్మదీయుడిని కావాలని నిశ్చయించుకున్నాను. ఎందుకనగా ఈ ఖిలాఫతే మనకు సన్మార్గామును చూపుతుంది. ” అని తెల్పినారు. అల్లాహ్ తాలా ఏ విధముగా వివిధ సమయాలలో, వివిధ ప్రాంతాలలో, వివిధ దేశాలలో ఉన్న ప్రజలకు సన్మార్గాం చేయుచున్నాడు?. అనే ఇలాంటి విషయాలు మిక్కిలి గలవు.

మన మిష్నరి ఇంచార్జ్ ఇలా తెల్పినారు. కెమ్రాన్ దేశంలోని మర్వాన్ పట్టణంలో ప్రజలు ఎం.టి.ఏ చూస్తుంటారు. ఎం.టి.ఏ ఆఫ్రీకా ప్రారంభించిన నాటి నుండి ప్రజలు అధికముగా ఎం.టి.ఏను చూడసాగారు. అక్కడ ప్రత్యేకించి జుమా ప్రసంగాలను వింటూ ఉంటారు.

జుమా ప్రసంగాలు వినడం ప్రారంభించిన నాటి నుండి వారిలో చాలా మార్పు ఏర్పడింది. జమాఅత్ వైపు శ్రద్ధ కూడ పెరగడం జరుగుతుంది. అక్కడి అహ్మదీయులు విశ్వాసంలో పటిష్టులవుచున్నారు. తమను తాము ఖిలాఫత్‌తో అనుసంధానం చేసుకోవాలని వారు అధికముగా ప్రయత్నిస్తుంటారు. అంతేగాకుండా సంపూర్ణ విధేయతను ప్రదర్శించాలని చూస్తుంటారు. మొత్తానికి ఖిలాఫత్ పట్ల వీరికి ఉన్నటు వంటి ప్రేమాభిమానాలను అల్లాహ్ తాలా స్వయముగా వారిలో కల్పించుచున్నాడు. ఖిలాఫత్ పట్ల ఇలాంటి ప్రేమాభిమానాలు ఉన్నంత కాలం వారి ఆంధోళన స్థితిని అల్లాహ్ తాలా శాంతియుత స్థితిగా మార్చివేస్తుంటాడు. పైగా ప్రజల కొరకు శాంతియుత వాతవరణంను కూడ నెలకొల్పుతుంటాడు. ఇన్షా అల్లాహ్.

వివిధ దేశాల పర్యటణకు నేను వెళ్ళినప్పుడు, మరి కొందరు ఏకముగా తమ ఉత్తరముల ద్వారా అహ్మదీయ్యత్‌ను స్వీకరించిన తరువాత అల్లాహ్ తాలా వారికి ఏ విధముగా ఖిలాఫత్‌తో అనుబంధాన్ని పెంచినాడో, వారికి ఉన్నటు వంటి ఆంధోళనకర స్థితిని ఏ విధముగా వారికి అనుకూల స్థితిగా , శాంతియుత స్థితిగా మార్చినాడో తెలియజేసే వాఖ్యాలను తెలియ పర్చుతుంటారు. కావున ఖిలాఫత్‌తో అనుబంధమును కల్గి ఉంటూ, అల్లాహ్ మరియు అతని ప్రవక్తల ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొను వారు, తమ నమాజ్‌లను స్థిరపర్చుకొను వారు, తమ మనస్సును, తమ సంపదను పవిత్రము చేసుకొనువారు, విధేయతలో కూడ ఉన్నత ప్రామాణికమును నెలకొల్పువారు ఇన్షా అల్లాహ్ తాలా అల్లాహ్ అనుగ్రహములకు, కరుణకు అర్హులగుదురు. ప్రపంచము కూడ ఖిలాఫతే అహ్మదియ్య ద్వారా ఒకే సమాజంగా మారడంను చూస్తుంది. ఖిలాపత్ లేకుండా ఈ మార్పు సాధ్యం కాదు. కావున ఈ లక్ష్య సాధన కొరకు, అల్లాహ్ తాలా అనుగ్రహాలను శాశ్వతముగా పొందుటకు ఓ అల్లాహ్! నీ ఈ అనుగ్రహమును శాశ్వతముగా కొనసాగించుమని మనమందరం మరియు జమాఅత్ సభ్యులందరు అల్లాహ్ తాలాతో దుఆలు చేస్తుండాలి. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన మనం ప్రపంచీకులందరిని ముసల్మానులుగా తీర్చుదిద్దువారము అగుదుము గాకా!, ఒకే సమాజంగా తీర్చుదిద్దువారము అగుదుము గాకా!, అందరిని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం క్రిందికి చేర్చువారము అగుదుము గాకా! అల్లాహ్ తాలా మనందరికి ఇందుకు అవకాశంను కల్పించుగాకా! (ఆమీన్).

గత ఖుత్బాలో నేను ఈ మస్జిద్ ప్రారంభోత్సవమును గూర్చి ప్రసంగించాను. అప్పుడు నేను ఒక విషయము ప్రస్తావించుట మరచిపోతిని. ఈ మస్జిద్‌నకు శంకుస్థాపన జరిగినప్పుడు నేను కెనడా పర్యటనలో యున్నాను. పర్యటనకు వెళ్ళుటకు సిద్ధమవుచున్నాను. బహుశా నా పర్యటన తేదీలు నిర్ణయించబడిన తరువాత ఈ మస్జిద్ శంకుస్థాపన తేదిని నిర్ణయించారు. మొత్తానికి నేను పర్యటనకు వెళ్ళుచున్నాని ఒక ఇటుకపై నాతో దుఆ చేయించి తీసుకొంటిరి. 10 అక్టోబర్ 2016వ తేదీన దుఆలతో కీ॥ శే॥ గౌ॥ ఉస్మాన్ చీనీ గారు ఈ మస్‌జిద్‌నకు శంకుస్థాపన చేసినారు. అలా ఈ మస్జిద్ శంకుస్థాపనతోనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు కూడ ప్రారంభించడం జరిగింది. మొత్తానికి ఈ మస్జిద్ శంకుస్థాపన కీ॥శే॥ గౌ॥ ఉస్మాన్ చీనీ గారు చేశారు. ఈ విధంగా అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ మస్‌జిద్‌లో చీనీ జాతి భాగము కూడ యున్నదని మనము అనుకోవచ్చును. కావున చైనాలో కూడ త్వరలో ఇస్లాం వ్యాప్తికి అల్లాహ్ తఆలా అనుగ్రహించాలని మనము దుఆ చేయవలెను. చైనాలో ఏదో ఒక విధంగా ఇస్లాం అహ్మదియ్యత్ సందేశము వ్యాపించాలని గౌ॥ ఉస్మాన్ చీనీ గారు ఎల్లప్పుడు ఆందోళన చెందేవారు. వారి స్థాయి అంతస్థులు పెరగాలని మనము దుఆ చేయడంతో పాటు చైనాతో పాటు ప్రపంచములోని ప్రతి దేశములో కూడ అహ్మదియ్యత్, నిజమైన ఇస్లాం వ్యాపించుటకు చాలా దుఆలు చేయవలెను. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz